సూర్య ... www.suryaa.com

# ప్రజ్ఞ

pragna@suryaa.com

బుధవారం 13 జులై 2011 పేజీలు 12







# పదవ తరగతి అర్హతతో VRO ఉద్యోగాలు

APPSC Group-I,II
- ఎకానమి
- ఎ.పి. హిస్టరీ

TET
- తెలుగు
- ENGLISH
- हिंदी
- మాథ్స్

స్టడీమైండ్



# 10వ తరగతి అర్హతతో విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్ ఉద్యోగాలు

- మీ సొంత ఊళ్ళోనే మీకు గవర్నమెంట్ ఉద్యోగం కావాలని ఉందా?
- మీ ఊళ్ళోనే ఉండి నెలకు 10 వేల నుండి 12 వేల వరకు జీతం అందుకోవాలని ఉందా?
- మీ ఊళ్ళో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో మీ పాత్ర ఉండాలని కోరుకుంటున్నారా ?

ఈ ప్రశ్నలన్నింటికి అవును, అవును అని మీరు జవాబు చెపుతారని నాకు తెలుసు, ఐతే మీకు మరిన్ని ప్రశ్నలు

- పదవ తరగతి పాసై ఉన్నారా ?
- 18 సంవత్సరాలనుండి 34 సంవత్సరాల మధ్య వయసును (ఒ.సి అభ్యర్థులైతే) కలిగి ఉన్నారా ? రిజర్వేషన్ అభ్యర్థులయితే 18 సం॥ల నుండి 39 సం॥ మధ్య వయస్సు కలిగి ఉన్నారా ?

అవును, అని ఈ రెండు ప్రశ్నలకు జవాబులు చెపితే మీ కోసం వందలాది విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ (వి.ఆర్.ఓ) ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి. అన్నీ కుదిరితే ఈ నెల (జులై) చివరి వరకు రాష్ట్రం మొత్తం కలిపి 1172 వి.ఆర్.ఓ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఖచ్చితంగా వస్తుంది. ఆర్థిక శాఖ అనుమతులు పూర్తయి, రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తిగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక ఎ.పి. లాండ్ అడ్మినిస్ట్రేషన్ శాఖ (భూపరిపాలనా శాఖ) నోటిఫికేషన్ ఇవ్వడమే తరువాయి. ఇంకా ఒక్కటి గుర్తుంచుకొండి. ఈ పోస్టులు జిల్లా స్థాయిలో భర్తీ అయ్యే పోస్టులు. కనుక రాష్ట్రంలోని రాజకీయ ఉద్యమాల ప్రభావం వాటి నియామక ప్రక్రియపై ఉండదు.

## జిల్లాల వారీగా పోస్టుల వివరాలు :

రానున్న వి.ఆర్.ఓ. పోస్టుల్లో రాష్ట్రంలోని 23 జిల్లాలకు కలిపి 1172 ఉన్నాయి. అంటే ఇటీవలే భర్తీ చేసిన గ్రూప్-4 పోస్టుల కన్నా రెండింతలన్న మాట. చాలా చాలా కాలం తర్వాత నేరుగా విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకు డైరెక్ట్ నోటిఫికేషన్ వస్తోంది. ఇందువల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది యువత ఈ ఉద్యోగాల రాత పరీక్షలు రాయడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. జస్ట్ 10వ తరగతి, ఊళ్ళోనే గవర్నమెంట్ ఉద్యోగం, మంచి హోదా.... ఇంకా ఏం కావాలి.

ఇక, జిల్లాల వారిగా విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగాల ఖాళీలను గమనిస్తే అనంతపురంలో 137, అదిలాబాద్‌లో 15, గుంటూరు 269, శ్రీకాకుళం 26, విజయనగరం 38, తూర్పు గోదావరి 35, పశ్చిమగోదావరి 49, కృష్ణా 39, ప్రకాశం 76, నెల్లూరు 26, చిత్తూరు 79, కడప 23, కర్నూల్ 58, మహబూబ్‌నగర్ 23, కరీంనగర్ 60, మెదక్ 8, వరంగల్ 45, నిజామాబాద్ 21, ఖమ్మం 27, నల్గొండ 26, రంగారెడ్డి 59, హైదరాబాద్ 34 విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశాఖపట్నం జిల్లాలో వి.ఆర్.ఓ. పోస్టుల ఖాళీలు లేవు. ఈ జిల్లా అభ్యర్థులు పొరుగున గల శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో అప్లయ్ చేసుకొని నాన్‌లోకల్ కింద గల 20 శాతం ఉద్యోగాలను పొందవచ్చు. మొత్తం ఉద్యోగాలు వంద అనుకుంటే 80 ఉద్యోగాలను జిల్లాలోని స్థానికులు, 20 ఉద్యోగాలకు వేరే జిల్లా అభ్యర్థులు పోటీ పడవచ్చు.

## ఎవరీ వి.ఆర్.ఓ..?

విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ అనే అతను గ్రామ స్థాయిలో మనకు కనపడే మొదటి ప్రభుత్వపు ఉద్యోగి. మండలానికి ఎం.ఆర్.ఓ. ఎలానో గ్రామానికి లేదా రెండు, మూడు గ్రామాలకి కలిపి వి.ఆర్.ఓ. అలాంటి వాడు. విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్ (వి.ఆర్.ఎ) కు ప్రమోషన్ లభిస్తే వి.ఆర్.ఓ. అవుతాడు అయితే 70 శాతం పోస్టులు ఇలా ప్రమోషన్‌ల ద్వారా పోగా, మిగతా 30 శాతం పోస్టులు డైరెక్ట్ కోటా క్రింద భర్తీ అవుతాయి. ఆ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటా కిందే ఇప్పుడు 1172 పోస్టులు భర్తీ కానున్నాయి. డిప్యూటి తహసిల్దార్ పరిధిలో రాష్ట్రంలోని సుమారు 40 వేల గ్రామాలలో వి.ఆర్.ఓ.లు పని చేస్తుంటారు.

కన్న తల్లి లాంటి జన్మభూమికి సేవ చేసే అదృష్టం విలేజ్ రెవిన్యూ ఆఫీసర్‌లకి లభిస్తుంది. ప్రతి మండలం పరిధిలో 20 నుంచి 30 వరకు ఉండే గ్రామాలకు కళ్ళు, చెవుల వంటి వారు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్లు. భూమిశిస్తు వసూలులో ఎం.ఆర్.ఓ. కు సహకరించడం ప్రభుత్వ, ప్రవేట్ భూముల రికార్డులను భద్ర పరచడం, కులం, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల మంజూరుకు సిఫారస్ చేయడంతో పాటు రేషన్ కార్డుల మంజూరు వరకు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్స్ బాధ్యతలే. అందుకనే విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగం అంటే అంత హోదా, గౌరవం అన్న మాట.

**VRO**

- మీ ఊళ్ళోనే మీకో గవర్నమెంట్ ఉద్యోగం
- మొత్తం ఖాళీలు 1172
- అర్హత పదో తరగతి మాత్రమే
- జీతం (నెలకు) 10వేల నుండి 12 వేలు




## అర్హత, వయసు వివరాలు...

మొదటిసారిగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీకాబోతున్న 1172 విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగాలు పొందడానికి స్త్రీ పురుషులెవరైనా ఓపెన్ కేటగిరి వారయితే 18 ఏళ్ళ నుండి 34 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలి. అలానే రిజర్వేషన్ కేటగిరికి చెందిన స్త్రీ పురుష అభ్యర్థులయితే 18 సంవత్సరాల కనీస వయసు కలిగి 39 సంవత్సరాల గరిష్ట వయసు కలిగి ఉండాలి. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే నోటిఫికేషన్ విడుదలయ్యే ఈ నెల చివర నాటికి పదవ తరగతి పాస్ సర్టిఫికేట్ చేతిలో ఉంటే చాలును. పదవ తరగతి కంపార్ట్‌మెంట్ పాసా? లేదా ఫస్ట్ క్లాసా ? లేదా సెకండ్ క్లాసా ? అని చూడరు. ఏ ర్యాంకులోనైనా సరే 10వ తరగతి సాధారణ ఉత్తీర్ణులై ఉంటే చాలును.

## జీతం - ప్రమోషన్ సంగతి

మంచి జీతం పదివేల నుండి 12 వేల వరకు. అయినా ఊళ్ళోనే విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగం దొరికితే పన్నెండు వేల రూపాయలను ఏం చేసుకుంటారు చెప్పండి అంటే నా ఉద్ధేశం గ్రామాల్లో పెద్దగా ఖర్చులుండవు కదా ! మనం నివసించే ఇండ్లు మనవే కదా ! అద్దె తదితరాలుండవు కదా ! కనక ఖర్చు తక్కువే కదా ! అయినా అందరు ప్రభుత్వ ఉద్యోగుల లాగానే జీతాలు, బాధ్యతలు ప్రభుత్వం కల్పించే వసుతులు అన్నీ విలేజ్ రెవిన్యూ ఆఫీసర్‌కు ఉంటాయి. రిటైర్ అయిన అనంతరం మంచి పెన్షన్ కూడా ఉంటుంది. అదీ కాక నిబద్ధతగా జాబ్ చేస్తే పదేళ్ళకోసారి ప్రమోషన్‌లు వస్తాయి. ఈ ప్రమోషన్‌లో భాగంగా తహసిల్దార్ వరకు ఎదగొచ్చు. విలేజ్ రెవిన్యూ ఆఫీసర్‌గా పదేళ్ళ సర్వీసు అనంతరం రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్.ఐ) గా ప్రమోషన్ పొందచ్చు. మండల ఆదాయాన్ని బట్టి జనాభాను బట్టి ఒక్కో మండల కేంద్రంలో ఇద్దరు రెవిన్యూ ఆఫీసర్ (ఆర్.ఐ)లు ఉంటారు. ఈ ఆర్.ఐ జాబ్‌లో పదేళ్ళ సర్వీసు అనంతరం ప్రమోషన్ పై డిప్యూటి తహసిల్దార్ కావచ్చు ఆనక తహసిల్దార్‌గా ఎదగొచ్చు. కష్టపడి నిజాయితీగా సర్వీసు చేసేవారికి విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ జాబ్ మంచి ఛాన్స్ ఉదా॥ ఒక సగటు అభ్యర్థికి పదవ తరగతి పూర్తయ్యేటప్పటికి 16 సంవత్సరాలు వచ్చాయనుకుందాం. అతను 18వ ఏట విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ పరీక్ష రాసి సెలక్టయినాడనుకుందాం. అతను 28 వయసుకు ఆర్.ఐ. అయిపోతాడు. 35వ ఏటకి డిప్యూటి తహసిల్దార్ అయిపోవచ్చు. అలాకాక పరీక్ష రాసే నాటికి కొంచెం ఏజ్ ఎక్కువగా ఉందనుకొండి. అతను కనీసంలో కనీసం మండలంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అయినా అయ్యే ఛాన్స్‌లు ఖచ్చితం ఒక మండలంలో ఆర్.ఐ అంటే ఆ పదవికి ఎంత గౌరవం ఉంటుందో, ఎంత హోదా ఉంటుందో మనకు తెలిసిందే.

## అత్యధిక ఖాళీలు గుంటూరు జిల్లాలోనే (269)

విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగాల్లో గుంటూరు జిల్లా పంట పండనుంది. మొత్తం 1172 ఖాళీల్లో 269 ఖాళీలు ఒక్క గుంటూరు జిల్లాలోనే ఉన్నాయి. అంటే సుమారు 300 వి.ఆర్.ఓ. ఉద్యోగాలన్నమాట. విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ పోస్టులు జిల్లా పోస్టులు కనక ఏ మాత్రం కష్టపడి చదివి రాత పరీక్ష మెరిట్‌లో పాసయినా జాబ్ ఖచ్చితంగా లభిస్తుంది. కనక గుంటూరు జిల్లా అర్హులైన అభ్యర్థులారా ఈ బంగారు అవకాశం వదులు కోకండి. రాత పరీక్షకు కోచింగ్ తీసుకోనైనా జాబ్ కొట్టండి. ఇప్పటి నుంచే రాత్రి, పగలూ చదవండి ఈ సంవత్సరంలోపలే మీరు విలేజ్ రెవిన్యూ ఆఫీసర్లై పోతారు.

## ఎలా ఎంపిక చేస్తారు :

విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగాలు జిల్లా స్థాయికి చెందినవి. ఇవి రెవిన్యూ శాఖ పరిధిలోకి వస్తాయి. కనక జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటి ఏర్పడి ఏ జిల్లాకు ఆ జిల్లా నియామకాలు చేపడుతుంది. రాత పరీక్ష మాత్రం రాష్ట్రం అంతటా ఒకే రోజు జరుగుతుంది. ఏజిల్లా అభ్యర్థులు ఆ జిల్లాలోనే రాత పరీక్షకు హాజరు కావాలి. ఒక వేళ తమ జిల్లాలో వి.ఆర్.ఓ.పోస్టులు ఖాళీ లేకపోతే పక్క జిల్లాలో నాన్‌లోకల్ కింది రాసుకోవచ్చు. జిల్లా కేంద్రంలో దరఖాస్తులు లభిస్తాయి. నోటిఫికేషన్ వెలువడిన 20 రోజులలోపు ధరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది.

## రాత పరీక్ష కీలకం...

వంద మార్కులకు గాను 100 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకూ సరైన జవాబు మనలను ఉద్యోగానికి దగ్గర చేస్తుంది. ఎలాంటి పైరవీలుండవు. కష్టపడి చదివిన వారిదే జయం. ప్రతిభ కల వారిదే ఉద్యోగం . ఇంటర్వ్యూలుండవు కనక అల్టీమేట్ ఫలితం రాత పరీక్ష పైనే ఆధారపడి ఉంటుంది. కనక ముందు మనకో ఉద్యోగం కావాలి. అది చిన్నదా ? పెద్దదా ? అనవసరం. మన కాళ్ళపై మనం నిలబడటానికి ఉద్యోగం అత్యవసరం కనక విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ రాత పరీక్షకు పోటీ తీవ్రంగా ఉంటుంది. కాకపోతే జిల్లా స్థాయిలోనే కాంపిటీషన్ ఉంటుంది. అదికూడా తీవ్రంగా ఉంటుంది. అందుకని రాత పరీక్ష కోసం మంచి కోచింగ్ తీసుకొండి ఖచ్చితంగా అందరికంటే ముందుంటారు.

రాత పరీక్షకకు గాను ఉండే ఒకే ఒక్క పేపర్ జనరల్ నాలెడ్జ్ ఉంటుంది. ఇందులో భారత దేశ చరిత్ర, సంస్కృతి, భారత రాజ్యాంగం, జనరల్ సైన్స్ (రసాయన, భౌతిక, వృక్ష, జీవ శాస్త్రాలు) ఎకానమి, జాగ్రఫి, చిన్న చిన్న పదో తరగతి స్థాయి లెక్కలు, మరియు జనరల్ నాలెడ్జ్ అంశాలు ఇంకా కరెంట్ ఎఫైర్స్ పైన వంద ప్రశ్నలు వస్తాయి. ఓ.ఎమ్.ఆర్. పద్ధతిన ఆన్సర్ షీట్ ఉంటుంది జవాబులను వృత్తంలో పెన్సిల్‌తో రుద్దవలసి ఉంటుంది. రాత పరీక్షకు గాను పదో తరగతి లోపు పుస్తకాలను చదివేయడం చేయాలి. ఖచ్చితంగా గుర్తు పెట్టుకొండి. రాత పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించిన వారికే విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఉద్యోగం లభిస్తుంది.

## ఎన్ని మార్కులు సాధించాలి ?

వంద మార్కులకు ప్రశ్న పత్రం కనక జిల్లాలో పోటీని బట్టి ఖచ్చితంగా 75 పై బడి మార్కులను సాధించాలి. ఈ మార్కుల కటాఫ్ జిల్లా జిల్లాకు మారుతుంది. ఉదా॥ గుంటూరు జిల్లాలో 269 అత్యధిక పోస్టులు ఉన్నాయి కనక ఈ జిల్లాలో పోటీ తీవ్రంగా ఉంటుంది. కనుక వంద మార్కులకు గాను ఓపెన్ కేటగిరి వారికి ఎనభై వరకు మార్కులు రావలసి ఉంది. కష్టపడి బాగా చదివితే వస్తాయి. ఆశావాదంతో ఉంటే వస్తాయి. మంచి కోచింగ్ తీసుకుంటే వస్తాయి. మోడల్ పేపర్లు సాధన చేస్తే వస్తాయి. పోటి తీవ్రంగా ఉన్నప్పటికీ **నాకొక పోస్టు కావాలి, ఒక పోస్టునాది** అనే ఆలోచనతో ప్రిపరయితే జాబ్ మనదే. సో ! ఫ్రెండ్స్ ఇక రాత్రి, పగలూ చదవడం ప్రారంభించండి జీవితంలో అదృష్టం ఒకేసారి వస్తుంది.



**ఎస్.ఎం.రఫీ**, డైరెక్టర్
డ్రీమ్స్ కోచింగ్ సెంటర్, హైదరాబాద్, గుంటూరు
Cell: 9866414200

## ఈసెట్-2011వెబ్ కౌన్సెలింగ్

ఈసెట్-2011 లో అర్హత సాధించిన అభ్యరులకు (బిఎస్సి, డిప్లమో హోల్డర్స్) వెబ్‌కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు ఏదైనా హెల్ప్‌లైన్ సెంటర్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి.

**సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ :**
బిఎస్సి, ఈఐఈ, సిఎస్ఈ జులై 14 న, ఈసిఈ, ఈసిఈ జులై 15, సిహెచ్ఈ, ఈఈఈ- జులై 16 , మెకానిక్/మెట్/మిన్/సెర్/బయో జులై 17, సివిల్, పిహెచ్ఎమ్ జులై 18.
ఎన్‌సిసి, స్పోర్ట్స్, పిహెచ్, క్యాప్ అభ్యర్థుల హైదరాబాద్‌లో మసాబ్ ట్యాంక్‌లోని సాంకేతిక విద్యాభవన్‌లో కేంద్రీకృత సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.

**ఆప్షన్స్ వినియోగ షెడ్యూల్ :**
సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయిన అభ్యర్థులు జులై 16 నుండి జులై 30 వరకు ఇంటర్‌నెట్‌లో ఆప్షన్స్ వినియోగం చేయవచ్చు.
గమనిక: సంబంధిత కోర్సులో 45 శాతం మార్కులు సాధించిన ఓసి/బిసి అభ్యర్థులు, 40 శాతం మార్కులు సాధించిన ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు అర్హులు.

**ఫీజుల వివరాలు :**
యూనివర్సిటీ కళాశాల - రూ.10000/-, యూనివర్సిటీ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్, ప్రవేట్ కళాశాలలు - రూ.31000/-
ప్రాసెసింగ్ రుసుము : ఎస్‌సి/ఎస్‌టి - రూ.300/-, ఇతరులు- రూ.600/-. ఇతరవివరాలకు http://apecet.nic.in వెబ్‌సైట్ చూడండి.

APPSC
Group-I ,II
ఎకానమి

# మానవాభివృద్ధి నివేదిక

*(గత వారం తరువాయి........)*

**బి.పేదరిక నిర్మూలన :**
దారిద్ర్య రేఖకు ఎగువ ఉన్నవారిని పరిగణనలోకి తీసుకుంటు గణిస్తారు.

**సీ. పట్టణీకరణ :**
1991 లెక్కలను ఈయన ప్రమాణికంగా తీసుకున్నాడు

- గుహ మానవాభివృద్ధికి సూచీని 4 విధాలుగా విభజించారు.

$HDI_1$, $HDI_2$, $HDI_3$, $HDI_4$.
గుహ ప్రకారం $HDI_1$ లో 9వ స్థానం $HDI_4$ లో 6వ స్థానంలో ఉంది.

**జాతీయ మానవాభివృద్ధి నివేదిక :**

- 2002 లో జాతీయ మానవాభివృద్ధి రిపోర్టు ప్రణాళిక సంఘం వారు రూపొందించి ప్రచురించారు. 1981, 1991, 2001 కాలానికి ప్రణాళిక సంఘం రాష్ట్రాలవారీగా హెచ్‌డిను తయారు చేసింది.
- యుఎన్‌డిపి ఉపయోగించిన దీర్ఘకాలవంతమైన జీవనం, విద్యాసాధన, ఆర్థిక స్థానాన్ని దీనిలో ఉపయోగించినా కొంత మేర వ్యత్యాసం ఉంది. ఆ సూచితాలను క్రింద పట్టికలో చూపడం జరిగింది.
- యుఎన్‌డిపి కి ప్రణాళిక సంఘానికి హెచ్‌డిఐ అంశాలతో వ్యత్యాసం.

| యున్‌డిపి | అంశాలు | ఎన్‌హెచ్‌డిఆర్ |
|---|---|---|
| ఆయుర్ధాయం | దీర్ఘకాలవంతమైన జీవనం | ఆయుర్ధాయం 7సంవత్సరాల మరియు ఆపైన |
| అక్ష్యరాస్యత | విద్యాసాధన | అక్ష్యరాస్యత రేటునియత విద్యకు ప్రాధాన్యత |
| తలసరిఆదాయం | | తలసరి విని యోగవ్యయం |

భారత ప్రభుత్వం జాతీయ మానవాభివృద్ధి నవేదికను తయారు చేయమని జాతీయ ప్రణాళికా సంఘంను ఆదేశించడంతో 2001 సం౹౹ నుండి ఎన్‌హెడ్‌డిఐ గణించుటకు చర్యలకు కొద్ది సవరణలు చేస్తూ క్రింది విధంగా నిర్ణయించింది.

1. తలసరి వినియోగ వ్యయం రూపాలలో
2. సగటు వయోజన అక్షరాస్యత 7సం౹౹లు పై బడిన వారిలో
3. సగటు జీవన కాల మరియు శిశు మరణాల సంఖ్య 3 సూచికలకు గరిష్ట, కనిష్ట విలువలను క్రింది విధంగా నిర్ణయించబడినవి.

| సూచిక | కనిష్ట విలువ | గరిష్ట విలువ |
|---|---|---|
| తలసరి వినియోగ వ్యయం రూ౹౹ | 65 | 35 |
| అక్షరాస్యత 7సం౹౹ పై | 0 | 100 |
| సగటు జీవన కాలం సం౹౹లో | 50 | 80 |

ఈ విలువను ప్రాతి పదికగా తీసుకొని సూత్రప్రాయంగా

$$HDI = \frac{\text{వాస్తవ విలువ} - \text{కనిష్ట విలువ}}{\text{గరిష్ట విలువ} - \text{కనిష్ట విలువ}}$$

**భారత జాతీయ మానవ అభివృద్ధి నివేదిక 2001 ప్రకారం ఆంధ్రప్రదేశ్ యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ.** (2008 గ్రూప్-2)

1. భారత దేశానికి సమానం
2. భారత దేశపు విలువ కన్నా అధికం
3. భారత దేశపు విలువ కన్నా తక్కువ
4. భారత హెచ్‌డిఐ సూచిక విలువలో 1/4వ భాగము

(జవాబు-3)

**జాతీయ మానవ అభివృద్ధి సూచిక (2001) :**

| రాష్ట్రం | విలువ | ర్యాంక్ |
|---|---|---|
| కేరళ | 0.638 | 1 |
| పంజాబ్ | 0.537 | 2 |
| తమిళ నాడు | 0.531 | 3 |
| మహారాష్ట్ర | 0.523 | 4 |
| హర్యానా | 0.509 | 5 |
| గుజరాత్ | 0.479 | 6 |
| కర్ణాటక | 0.478 | 7 |
| వెస్ట్ బెంగాల్ | 0.472 | 8 |
| రాజస్థాన్ | 0.424 | 9 |
| ఆంధ్రప్రదేశ్ | 0.416 | 10 |
| ఒరిస్సా | 0.404 | 11 |
| మధ్యప్రదేశ్ | 0.394 | 12 |
| ఉత్తర ప్రదేశ్ | 0.388 | 13 |
| అస్సాం | 0.386 | 14 |
| బీహార్ | 0.387 | 15 |
| మొత్తం ఇండియా | 0.472 | |

- మానవ అభివృద్ధి సూచికలో కేరళ మొదటి స్థానంలో ఉంది.(0.638) బిహార్ దిగువ స్థానంలో ఉంది. (0.367).
- భారతదేశ మానవభివృద్ధి సూచికతో పోలిస్తే ఆంధ్ర ప్రదేశ్ మానవభివృద్ధి సూచిక తక్కువ. ఆంధ్రప్రదేశ్ మానవభివృద్ధి సూచికలో 10 వ స్థానం ఆక్రమించింది.

ఆంధ్రప్రదేశ్ భౌగోళికంగా 4వ స్థానం, మానవ వనరుల పరంగా, 5వ స్థానం మానవ వికాసంలో 10 వ స్థానం ఆక్రమించింది.

- మానవాభివృద్ధిలో సరాసరి కంటే ఎక్కువ ఉన్న రాష్ట్రాలు మహారాష్ట్రా, హర్యానా, పంజాబ్, తమిళనాడు, కేరళ.

## ఆంధ్రప్రదేశ్ మానవ అభివృద్ధి నివేదిక-2007

ఆంధ్రప్రదేశ్ మానవ అభివృద్ధి నివేదికను ఆర్థిక, సామాజిక, అధ్యాయనాల సంస్థ. (Centre for Economic and Social studies - CESS) రూపొందించింది.

2001 సమాచార ఆధారంగా CESS, HDR ను రూపొందించి 2007 సం౹౹లో నివేధికను విడుదల చేసింది.

ఆంధ్రప్రదేశ్ HDR ను రూపొందించిన ఇదే మొదటి సారి.

CESS ఆదాయం, విద్య, ఆరోగ్యం మూడు అంశాలు తీసుకొని ని రూపొందించారు.

**జిల్లాల వారిగా మానవ అభివృద్ధి**

| జిల్లా | ర్యాంక్ | ఆదాయం | విద్య | ఆరోగ్యం |
|---|---|---|---|---|
| | 2001 | 2002-03 | 2001 | 2001 |
| విశాఖపట్నం | 11 | 01 | 18 | 19 |
| హైద్రాబాద్ | 01 | 02 | 01 | 01 |
| విజయనగరం | 22 | 23 | 10 | 23 |
| ఎమ్ నగర్ | 23 | 21 | 23 | 22 |

- మానవ అభివృద్ధిలో ప్రథమ స్థానం గల జిల్లా మొదటి ర్యాంకు - హైదరాబాద్
- చివరి ర్యాంకు మహబూబ్‌నగర్
- ఆదాయంలో ప్రథమ స్థానం గల జిల్లా హైదరాబాద్
- చివరి స్థానం విజయనగరం
- విద్యలో ప్రథమ స్థానం గల జిల్లా హైదరాబాద్
- చివరి స్థానం మహబూబ్‌నగర్
- ఆరోగ్యంలో ప్రథమ స్థానం గల జిల్లా హైదరాబాద్
- చివరి స్థానం విజయనగరం

**సగటు కంటే అత్యధిక HDI కలిగిన జిల్లాలు :**

1. హైదరాబాద్ - 0.717
2. కృష్ణా - 0.623
3. రంగారెడ్డి - 0.610
4. పశ్చిమ గోదావరి - 0.607
5. గుంటూరు - 0.599

**తక్కువ HDI కలిగిన జిల్లాలు :**

1. మహబూబ్‌నగర్ - 0.367
2. విజయనగరం - 0.402
3. శ్రీ కాకుళం - 0.453
4. అనంతపురం - 0.458
5. కర్నూలుబు - 0.473

**మానవభివృదిలో సగటు కంటే 11 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. అవి :**

1. వరంగల్ 2. నిజమాబాద్ 3. అదిలాబాద్
4. నల్గొండ 5. ఎమ్.నగర్ 6. కడప
7. కర్నూల్ 8. అనంతపురం 9. శ్రీ కాకుళం
10. విజయనగరం 11. ప్రకాశం

**మానవభివృదిలో ముందజలో ఉన్న జిల్లాలు**

- హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, మెదక్. పశ్చిమ గోదావరి, కృష్ణ, తూర్పు గోదావరి, గుంటూరు, నెల్లూరు, కరీంనగర్, విశాఖపట్నం, చిత్తూరు, సరాసరి కన్నా ముందు ఉన్నాయి.
- 2004-05లలో ఆంధ్రప్రదేశ్ పేదరికం 15% వరకు ఉంది. గణనియమైన అబివృద్ధి సాధించింది.
- బాలకార్మికులు ఎక్కువగా ఉన్న రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఒకటి యు.పి. తర్వాత స్థానం.
- 1993-94 లో 14.8 మంది ఉండగా 2004-05 6.6 శాతానికి తగ్గింది.
- 1993-94 లో 25 లక్షలు ఉండగా, 20004-05 నాటికి 10 లక్షలు ఉన్నారు.

| 2004-05 | ఎ.పి | ఇండియా |
|---|---|---|
| గ్రామాలలో | 3.6% | 3.6% |
| పట్టణాలలో | 3.1% | 2.3% |
| **మొత్తం బాలకార్మికుల శాతము** | **6.6%** | **3.3%** |

**ఉపాధి అవకాశాలు :**

- 1983 నుండి 1993 -94 వరకు ఉపాధి రంగంలో వృద్ధి 2.7% 1993-94 నుండి 2004-05 మధ్య 0.95% గా నమోదు అయినది. ఇది చాలా తక్కువ. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాల పెరుగుదల శాతం 1.9 గా నమోదైంది.
- నిరుద్యోగ సమస్య పెరగడం తో పాటు 1993-2000 సంవత్సరాలలో పోలిస్తే 1999-2005 మధ్య నిజవేతనాలు తగ్గిపోయినాయి.
- 2004-05 నాటికి కార్మికులలో 94% మంది అసంఘటిత రంగంలో ఉన్నారు.
- ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు ఎక్కువ మంది వ్యవసాయ రంగంపై ఆదారపడి ఉన్నారు.

**వ్యవసాయ రంగంలో పెట్టుబడి**

- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ విబాగం అద్వానంగా ఉంది.
- రాష్ట్రంలో సరాసరి 3700 మంది. పది గ్రామాలకు రైతులకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిగా ఉన్నారు. మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ లో 2 నుండి 4 గ్రామాలకు 1 వ్యవసాయ విస్తరణ అధికారి ఉన్నాడు.
- 1980లో వ్యవసాయ రంగంలో పెట్టుబడి 6% , 1990 సంవత్సరం నాటికి 1.5 శాతానికి తగ్గింది.

**అధిక బోర్లతో కుంగి పోయిన రైతులు :**

- 26% మంది రైతులు, బోర్ల పై అధిక పెట్టుబడి పెట్టారు.
- బోర్లపై అధిక పెట్టుబడి చేసిన జిల్లాలో దక్షిణ తెలంగాణ ముందడగా రాయలసీమ తర్వాత స్థానంలో ఉంది.
- అత్యధిక బోర్లపై పెటుటబడి పెట్టిన జిల్లాలో నల్గొండ ప్రథమ స్థానంలో ఉంది. 49.2 % రైతులు బోర్ల పెట్టుబడి పెట్టడం జరిగింది.

**బడి మానేస్తున్న పిల్లలు శాతంలో**

| సంవత్సరం | 1నుండి5వతరగతి | | | 1నుండి7వతరగతి | | |
|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | బాలురు | బాలికలు | మొత్తం | బాలురు | బాలికలు | మొత్తం |
| 197172 | 69.34 | 72.53 | 70.65 | 77.8 | 86.91 | 81.59 |
| 200506 | 24.61 | 24.85 | 24.73 | 50.26 | 52.37 | 51.30 |

**ఆయుఃప్రమాణం**
**2002 - 2006 ఆంధ్రప్రదేశ్**

- ఆయుప్రమాణం - 64.4
- పురుషులు - 62.9
- స్త్రీలు - 65.5

- ఆయుఃప్రమాణాలలో ఆంధ్రప్రదేశ్ 9వ స్థానం ఆక్రమించింది.
- ఆయుఃప్రమాణం ఎక్కువగా ఉన్న రాష్ట్రం - కేరళ 74
- ఆయుఃప్రమాణం తక్కువగా ఉన్న రాష్ట్రం - ఎమ్.పి. 58

**జననాలరేటు** : Birth rate

- 1000కి ఎంత మంది జన్మిస్తున్నారో తెలియజేస్తుంది.
- ఆంధ్రప్రదేశ్ = 2008 ప్రకారం 18.4
- జననాల రేటు ఎక్కువగా ఉన్న జిల్లా - అదిలాబాద్
- జననాల రేటు తక్కువగా ఉన్న జిల్లా -పశ్చిమ గోదావరి

**మరణాలరేటు :**

- 1000కి ఎంత మంది మరణిస్తున్నారో తెలియజేస్తుంది.
- 2008 - 1000 కి 7.5 మంది మరణిస్తున్నారు.

**శిశుమరణాల రేటు :**

- శిశువు పుట్టిన దగ్గరి నుండి 5 సంవత్సరాలలోపు ఏప్పుడైన మరణించడాన్ని శిశువు మరణంగా పరిగణిస్తారు.
- 1000 కి తీసుకుంటారు.
- 2008 ప్రకారం 1000 - 52
  - పురుషులలో - 51
  - స్త్రీలలో - 54
- శిశు మరణాలు ఎక్కువగా ఉన్న 17 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 11వ స్థానం ఆక్రమించింది.
- శిశు మరణాలు ఎక్కువగా ఉన్న జిల్లా - ఎమ్.నగర్...
- శిశు మరణాలు తక్కువగా ఉన్న జిల్లా - హైదరాబాద్ ...

**ప్రసూతి మరణాల రేటు**

- 1,00,000 కు ఎంత మంది మరణిస్తున్నారో తెలియజేస్తుంది.
- శిశువు జన్మించే సమయంలో మరణించినట్లయితే దానిని ప్రసూతి మరణంగా పరిగణిస్తారు.
- 2002 - 2003 ప్రకారం 1 లక్షకు - 341 ఉంది
- అత్యధికంగా ప్రసూతి మరణాల రేటు ఎక్కువగా ఉన్న జిల్లా - శ్రీ కాకుళం
- శ్రీ కాకుళంజిల్లాలో లక్షకు 412 మంది మరణిస్తున్నారు.
- అతి తక్కువ ప్రసూతి మరణాల రేటు ఉన్న జిల్లా హైదరాబాద్- లక్షకు 263 మంది మరణిస్తున్నారు.

**సాధారణ సంతానోత్పత్తి రేటు (టి.ఎఫ్.ఆర్) :**

- ఒక మహిళ 15 నుండి 45 సంవత్సారాల మధ్య కాలంలో ఎంత మంది పిల్లలకు జన్మనిచ్చే శక్తి ఉందో తెలియజేస్తుంది.
- 1994-2001 మధ్య కాలంలో సాధారణ సంతానోత్పత్తి రేటు. 2.3%
- సాధారణ సంతానోత్పతిరేటు తక్కువగా ఉన్న జిల్లా - మహబూబ్ నగర్
- సాధారణ సంతానోత్పతిరేటు తక్కువగా ఉన్న జిల్లాలు క్రిష్ణా, గుంటూరు, హైదరాబాద్

*(తరువాయి భాగం వచ్చే వారం...)*



ఎ. కళింగరెడ్డి, లెక్చరర్
హైదరాబాద్

# ఆంధ్ర సమాజం (1565 వరకు)

ఆంధ్రప్రదేశ్ చరిత్ర
APPSC special
Group - I, II
J.L, D.L

*(గతవారం తరువాయి........)*

### III క్షత్రియులు

ఆంధ్రరాజులు ఎక్కువగా బ్రాహ్మణ, క్షత్రియ వర్గాలను, సూర్య, చంద్రవంశాల పుట్టుకను తమ మాతృకగా చెప్పుకున్నారు. ఉదాహరణకు విష్ణుకుండులు "బ్రహ్మక్షాత్ర తేజోభృతాం" అని, శాలంకాయనులు చతుర్వేదులైన రథకారులమని, చాళుక్యులు చంద్రవంశ క్షత్రియులమని చెప్పుకున్నారు. కాని వారి పేర్లు, వరాహం లాంటి రాజ చిహ్నాలు వీరు మొదట శూద్రులే అని, చిరకాలం పాలించి క్షత్రియులైనారని, అప్పుడు ఎక్కువ సాంఘిక స్థాయిని ఆశించారని అనడానికి తావిస్తున్నాయి. అభీరకులు, బృహత్పలాయనుల లాంటి విదేశీయ శకయవనులు, ఆటవిక జాతులు కూడా పాలక వంశాలయ్యాయి. అన్ని రాజవంశాలు కూడా వర్ణధర్మాన్ని ఉద్ధరించడానికి, వర్ణసంకరాన్ని ఆపడానికి బ్రాహ్మణులకు అగ్రహారాలు, మాన్యాలిచ్చారు. ఘటికలను పోషించారు. కాని వారే బ్రాహ్మణులతో, సామంతులతో, శకులతో వైవాహిక సంబంధాలు పెట్టుకొని వర్ణసంకరానికి పాల్పడ్డారు. నానాటికి వృత్తుల సంఖ్య పెరగడం కూడా ఉపవర్ణాలు, కులాలు పెరగడానికి కారణం.

### IV బ్రాహ్మణులు

జైనులు, బౌద్ధులతో పాటు బ్రాహ్మణులూ ఉత్తర భారతం నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృతీకరణలో పాలుపంచుకున్నవారిలో ప్రముఖులు. వీరికి 9వ శతాబ్దం వరకు సమాజంలో ఎక్కువ గౌరవం ఉండేది. వీరు పాండిత్యంతో పాటు పదవుల్లోనూ ఉన్నారు. కనుక 11వ శతాబ్దం నాటికి వీరిలో వైదికులు, నియోగులు అనే శాఖలు వచ్చాయి. వీరికి ప్రభువులు అగ్రహారాలు, మాన్యాలిచ్చి వైదిక, వర్ణ ధర్మాలను ధరించడానికి నియోగించారు. ఘటికా స్థానాల్లో (విద్యాకేంద్రాల్లో) కూడా వీరే గురువులు. పౌరోహిత్యం వీరి ప్రధాన వృత్తి అయినప్పటికీ శాలంకాయనులు చతుర్వేద రథకారులు అనడంతో వీరు అక్కడక్కడ శూద్ర వృత్తులనూ అనుసరించారని అర్థమవుతోంది. ఇక కాకతీయ పూర్వపు రాజకీయ అనైక్యత, యుద్ధాలు శూద్రులకు సైనిక, ఉద్యోగ వ్యవస్థలో ప్రాధాన్యమివ్వడంతో బ్రాహ్మణులు కర్ణాటకకు, తమిళనాడుకు వలసపోయారు. అలాంటి వారికి వారి మాతృస్థానాన్ని బట్టి వారిలో ఆరువెలనాటి, వేగినాటి, ములికినాటి, కమ్మనాటి అనే భేదాలు వచ్చాయి.

### V వైశ్యులు

శాతవాహనులు, ఇక్ష్వాకుల కాలంలో వైశ్యులు నిగమ సభలు ఏర్పాటు చేసుకొని, శ్రేష్ఠి ఆధ్వర్యంలో దేశ, విదేశ వర్తక-వాణిజ్యాలు నిర్వహించేవారు. నగర పాలనలో వీరిది ప్రధానపాత్ర. తెలంగాణాలో వీరిని కోమట్లు అంటారు. బోధన్ రాజదేవుడు గోమతేశ్వరుని భక్తులు కాబట్టి వారికా పేరు వచ్చింది అంటారు. ఇక్ష్వాకుల అనంతరం విదేశీవాణిజ్యం క్షీణించడంతో స్థానికంగా వస్తువులు అమ్మటం, వడ్డీ తాకట్టు వ్యాపారం చేయడం వీరి వృత్తి అయింది. 6,7 శతాబ్దాలలో మనకు కనిపించే గౌరులు గౌడ (బెంగాల్) దేశం నుండి వచ్చినవారు. బలిజులు (బాహుబలి గోమతేశ్వరుడు) కూడా కోమట్లే. వీరిలో కూడా చాళుక్యుల కాలంలో అనేక శాఖలు ఏర్పడ్డాయి. 714 గోత్రాలు, కమ్మనాటి లాంటి ప్రాంతీయ భేధాలున్నాయని చరిత్ర.

### VI శూద్రులు

ఎక్కువగా ఉపవర్ణాలు, కులాలు ఏర్పడ్డవి శూద్రవర్ణంలోనే. వ్యావసాయక, వర్తక, ఇతర సేవలు చేయడం వీరి ప్రధానవృత్తి(ధర్మం). శాతవాహనుల కాలం నుండే మనకు నేత, వడ్రంగం, గోవుల మేపడం లాంటి వృత్తులు కన్పిస్తున్నాయి. చాళుక్యుల కాలంలో పశువుల సహాయంతో వ్యాపా రులకు వర్తక సామాగ్రిని చేరవేసేవారిని పెరికలు అనేవారు. గ్రామాలలో చేతివృత్తులూ వీరివే. నిజానికి ఆంధ్ర రాజవంశాలు (ఉదా: వెలనాటి చోడులు, బోయలు మొదలైన) ఎక్కువగా శూద్రులవే. క్షాత్రధర్మాన్ని అనుసరించి, క్షత్రియులతో వివాహ సంబంధాలు నెరిపి క్షత్రియులైనారు. పుళింద అనే శూద్ర వర్ణాన్ని నాలుగు వర్ణాల రక్షణకై బ్రహ్మదేవుడు సృష్టించాడట. 12వ శతాబ్దంలో ప్రాచుర్యంలోకి వచ్చిన కుల వ్యతిరేక తీవ్రవాద మత శాఖలు -వీరశైవం, వీర వైష్ణవం – కుల నిర్మూలనం చేయలేదు సరికదా బలిజ, సాతాని అని కొత్త కులాల సృష్టికి కారణమయ్యాయి.

క్రీ.శ. 7, 8 శతాబ్దాలలో యుద్ధావసరాలు పెరగడంతో నాటికే అగ్రహారాల్లో, ఇతరత్రా వ్యవసాయం చేసి బలపడిన శూద్రులు సైనికులుగా, రాజాస్థాన ఉద్యోగులుగా చేరి క్రమంగా పాలకులయ్యారు. అలాంటి వారిలో పంట కాపులైన రెడ్డిలు, వెలమలు ప్రధానమైనవారు. అయితే వీరు మహమ్మదీయులను పారద్రోలి తెలంగాణాను (వెలమలు), కోస్తాంధ్రను (రెడ్డిలు) ఒక శతాబ్దిన్నర కాలం పాలించినప్పటికీ పరస్పర కలహాలే వీరు రాజ్యాలు కోల్పోవడానికి ప్రధాన కారణం. రెడ్లు, వెలమల తరువాత కమ్మలు, కాపులు బలపడ్డారు. ఈ కారణాల వలన శూద్రులకు మొదట పై మూడు వర్ణాలైన ద్విజులకు ఉండే విద్యాభ్యాసం లాంటి అర్హతలు లేకపోయినప్పటికీ 11వ శతాబ్ది కల్లా సుగుణాలు కలిగిన శూద్రులు 'సచ్ఛూద్రుల'యి అగ్ర వర్ణాల అర్హతలూ పొందారు.

విజయనగర రాజ్య కాలానికల్లా అన్ని వర్ణధర్మాలూ కలుషితమయ్యాయి. బ్రాహ్మణుల్లో పూజారులు, మఠాధిపతులు, భూస్వాములు, మంత్రి, దండనాయక మొదలగు ఉద్యోగులు, వర్తకులు, భోక్తలు అనే వర్గాలున్నాయని సమకాలీన యాత్రికులు బార్బోసా, పేస్ అభిప్రాయపడ్డారు. అర్చకులు, పూజారులు దేవద్రవ్యాన్ని హరించి ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయారు. వైశ్యులు వాణిజ్యంలో నీతి తప్పారు. పంచాణం వారు దొంగసొమ్ము (లోహాలను) కొనే వారిని 'వైజయంతీ విలాసం' పేర్కొంటుంది.

### VII పంచములు

క్రీ.పూ.6వ శతాబ్ది నాటికే మలి, కొత్త రాతియుగపు వ్యవసాయదారులు చర్మకారులను వారి వృత్తిని చండాలమైనదిగా, అనారోగ్యకరమైనదిగా భావించి సమాజానికి దూరంగా ఉంచి ఉండవచ్చు అని పి.వి.పరబ్రహ్మశాస్త్రి భావించారు. అయితే బౌద్ధయుగంలో వీరిపై మచ్చ ఉండి ఉండకపోవచ్చు అనడానికి నిదర్శనం విధిక అనే చర్మకారుడు ధాన్యకటక స్థూపాన్ని కుటుంబ సమేతంగా దర్శించి దానం చేశాడనే శాసన సాక్ష్యం లభించడం. అయితే అధికారులు లేదా ఇతరుల రూపంలో చాటులు, భటులు మొదలగు అంటరానివారు అగ్రహారాల్లో ప్రవేశించి బ్రాహ్మణుల నుంచి సొమ్మును వసూలు చేయడం లాంటి అసాంఘిక చర్యలకు ఒడి కట్టరాదనే నిబంధనలుండేవి.

మాలలు, మాదిగలు చండాలులు, మాతంగులు, అంతేవాసినులు, నిషాదులు మొదలగు వారు ఊరు చివరన వెలివాడల్లో జీవించేవారు. 'సగం సాలె నేత సగం మాలనేత' అనే తెలుగు సామెతను బట్టి, ఇప్పటికీ కొందరు మాలలు మంచం, నులక, వ్యవసాయోపయోగ తాళ్లు అల్లడాన్ని బట్టి వీరు సమాజోపయోగ పనులే చేశారనేది స్పష్టం. మాదిగలు కూడా పశువుల చర్మ ముతో చెప్పులు, ఆరు తాళ్లు (ఎద్దులను అదిలించే కర్రలకు) అల్లడం, డప్పులు చేసుకోవడం, చనిపోయినవారి శవాలను మోయడం, కాటికాపరులుగా ఉండటం, శుభ-అశుభ కార్యాలకు డప్పులు వాయించడం లాంటి సమాజోపయోగ పనులనే చేసే వారు. వీరశైవం, శాక్తేయులు లాంటి తీవ్రవాద మత శాఖలు కొంత కుల నిర్మూలనకు కృషి చేసి పంచములకు సమానత్వాన్ని ఇవ్వడానికి ప్రయత్నించినా ఒక్కోసారి 'నా మాల కుక్కలు' అని, 'అసమాక్షు కొలువని యగ్రజుండైన వసుధ మాల' అని పేర్కొనడంలో వారూ మనస్పూర్తిగా మాల లను గౌరవించనట్లే. మందడం లాంటి శివాలయాలలో చండాలులకు అన్న వస్త్ర దానాలు చేసే సత్రాలుండేవని మల్కాపుర శాసనం. కాకతీయ పాలెగాళ్ల సేనలలో మాల మాదిగల సంఖ్య అపారం. బ్రాహ్మణ స్త్రీకి, శూద్ర పురుషుడికి పుట్టిన సంతానంగా చండాలులను పేర్కొంటారు.

### VIII. స్త్రీలు

నాటి నుంచి నేటి వరకు ఆంధ్ర దేశంలో పితృస్వామిక కుటుంబ వ్యవస్థనే ఆచరణలో ఉంది. శాతవాహనులు, ఇక్ష్వాకులు, తదనంతరం కొన్ని వంశాల రాజులు తమ తల్లుల పేర్లను తమ పేర్ల ఆరంభంలో ధరించడం, ప్రభువర్గ స్త్రీలు, రాణులు కొందరు బౌద్ధ సంస్థలకు దానాలు చేయడం లాంటివి నాడు మాతృస్వామిక వ్యవస్థ, స్త్రీలకు ఆస్తిహక్కులు ఉన్నాయేమో అనుకోవడానికి తావిస్తున్నాయి. కాని వాస్తవమేమిటంటే, హాలుని కంటే ముందు స్త్రీలు కథలు రాయడం అంతటి ఉన్నత స్థానంలో ఉండేవారు. వారికాస్థితి క్రమంగా పోయింది కాబట్టే వారు తమకు సమాన స్థానాన్ని ఇస్తున్న బౌద్ధమతాన్ని తమ పుత్రులను (భర్తలను) వాత్సల్యంతో లోబరచుకొని పోషించారు. బుద్ధుడు కూడా 'గౌతమ' అనే పెంచిన తల్లి పేరును ధరించాడు గదా !

సాంఘిక దురాచారాలైన బాల్య వివాహాలు, బహుభార్యత్వం, వరకట్నాలు, ఓలి వివాహాలు, ఉంపుడుగత్తెతనం, దేవదాసీ – ఆడపాప వ్యవస్థలు, వేశ్యావ్యవస్థ, సతీసహగమనం, నిర్బంధ వైధవ్యం మొదలైనవన్నీ స్త్రీల పాలిట శాపాలు. వారి హక్కులను హరించి వారిని ఉపభోగ వస్తువులుగా మాత్రమే చూసినట్టివి. అయితే ఉంపుడు గత్తెలు, సానులు-దేవదాసీలు, వేశ్యలు నాటి సామాజిక అవసరం అని వారికి నాడు సమాజంలో గౌరవమే ఉండేదని తేలుస్తోంది. కాకతీయుల నాగన్న మంత్రి 'అంగనా హృదయ సరోజ షట్పదము' అని, మరోరాజు 'రాయవేశ్యాభుజంగ' అని బిరుదులనూ ధరించడం, ఊరేగింపులు తదితర ప్రజా ఉత్సవాల్లోనే ఉంపుడు గత్తెలతో సరసమాడటం నాడు గొప్ప విషయాలు. రాజాస్థానానికి ఉంపుడు గత్తెలకు సరాసరి ప్రవేశముండేది. ప్రతాపరుద్రుని ఉంపుడుగత్తె మాచల్దేవికి ఢిల్లీ సుల్తాణి కంటే ఎక్కువ విలువ ఉండేదిట. సర్వజ్ఞ సింగభూపాలుడు పోతన చేత తన ఉంపుడు గత్తైపై 'భోగినీ దండకా'న్నే రాయించాడు. కుమారగిరిరెడ్డి లకుమపై మోజుతో 'వసంతరాజీయం' అనే సంగీత నృత్య ప్రధాన గ్రంథాన్ని రచించాడు. ఉత్తేజకర తాంబూలం వేసుకొని విజయనగర రాజు 200 మంది భార్యలపైగా ఉంపుడుగత్తెలతో భోగింపగలిగేవాడని అబ్దుల్‌రజాక్ ఆశ్చర్యపడ్డాడు.

సానులు, దేవదాసీల్లో ఎక్కువ మంది స్వచ్ఛందంగా దేవాలయాల్లో ఆటపాటలతో పాటు ఇతర పనులకు కుదిరేవాళ్లు. వారికి డబ్బు, గౌరవం దక్కేవి. భోగము వాళ్లు ముందు దేవాలయ నాట్యరంగ మంటపంలో నాట్యం చేసి తరువాత వేశ్యావృత్తిలోకి దిగేవారు. వారు సంగీత – సాహిత్య నాట్యాది రంగాలలో ప్రవీణులు. వారు నాట్యం చేయనిదే దేవుని ఊరేగింపు, దేవీనవరాత్రులు, భువన విజయసభ, వివాహాది వేడుకలు జరిగేవి కావు. వేశ్యలకు ప్రత్యేక వాటికలు/ వీధులుండేవి. ఒక్క ఓరుగల్లులోనే 12,700 వేశ్యాగృహాలుండేవట. విజయనగర భోగము సానులపై గణాచారి గుత్తాపన్ను ఆ నగర 12,000 రక్షక భటుల జీతాలకు సరిపడేదట. వేశ్యల ధన వ్యామోహం, మగవారి కామతృష్ణ నానాటికి వారి స్థాయిని దిగజార్చింది.

### IX శ్రేణులు – సమయాలు

శాతవాహనుల, ఇక్ష్వాకుల కాలంలో ప్రధాన కులాలకు, వర్తకులకు శ్రేణులుండేవి. అనంతరకాలంలో వర్తక ప్రాధాన్యం క్షీణించడంతో వాటి ప్రాధాన్యం కూడా తగ్గింది. అయితే 'సమయాలు' అనే పేరిట ఈ కుల సంఘాలకు పునర్ వైభవం కాకతీయుల కాలంలో వచ్చింది. 11వ శతాబ్దం నాటికే అష్టాదశ వర్ణాలు / ప్రజలు అనే పదం వాడుకలోకి వచ్చింది. కాకతీయులు ఇంకా సమస్త ప్రజ, అశేష ప్రజ అనే పదాలనూ వాడారు. ప్రతి ఊరిలో, నగరంలో కులానికి ఒక వీధి ఉండేది. కాకతీయ రాజధాని ఓరుగల్లులో నివసించే కులాల ప్రజల ఇండ్ల పట్టికను, 27 వర్గాల ప్రజలను ప్రతాప చరిత్ర, క్రీడాభిరామం పేర్కొంటున్నాయి. అవి : 1. బ్రాహ్మణులు, 2. మంత్రులు, ఇతర అధికారులు, 3. యోధులు, 4. సాధారణ వైశ్యులు, 5. ధనిక వర్తకులు, 6. పద్మనాయకులు, 7. విశ్వకర్మలు, 8. గొల్లలు, 9. కాపులు, 10. ఈడిగలు, 11. శివబ్రాహ్మణులు, 12. కుమ్మర్లు, 13. పట్టు నేతగాళ్లు, 14. పద్మసాలీలు (నూలు) 15. మేదర్లు, 16. రంగులు వేసేవాళ్లు, 17. ఉప్పర్లు, 18. మేరలు, 19. బెస్తలు, 20. తెనుంగులు, 21. బుక్కలు, 22. సంగర్లు, 23. రజకులు, 24. వేశ్యలు, 25. పూటకూటివారు, 26. బలిజలు, 27. ఇతర కులాలు, ఇంకా బంటెలవారు (అన్ని కులాల సైనికులు), కురుమలు వంటి వర్గాలు, భిక్షమెత్తుకునే దాసర్లు, మాల-మాదిగల వంటి వారూ ఉన్నారు.

ఈ 27 వర్గాల కులాలందరికీ సమయాలుండేవి. సమయాధిపతిని శ్రేష్ఠి (కులపెద్ద) అనేవారు. ప్రతి కులానికి సమయాచారం ఉండేది. సమయ నిర్వహణకై సంబంధిత కులం మీద పన్ను వసూలు చేసేవారు. కుల సమస్యలను, కుల వ్యక్తుల సమస్యలను సంబంధిత సమయం పరిష్కరించేది. వారి బాగోగులను, సమయ/ కుల దాన ధర్మాలను చూసుకునేది. ఊరి సమస్యలను అన్ని కులాల సమయాలు కలిసి పరిష్కరించుకొని బాగోగులను పట్టించుకొనేవి. ఇవి ఎంత బలవంతమైనవంటే రాజు ఒక ఊరిలో కొంత భూమిని దానం చేయాలన్నా, పన్ను విధించాలన్నా, ఏం చేయాలన్నా సమయాల అనుమతి తప్పనిసరి. అన్ని సమయాలను కలిపి అయ్యావళి అనేవారు.

అష్టాదశ ప్రజలకు ఊరి సమయాలు, స్థల (కొన్ని ఊర్ల) సమయాలతో పాటు, నాడు, విషయస్థాయిల్లోను సమయాలుండేవి. ప్రతాపరుద్రుని కటకూరు, మాటేడు శాసనాలు అష్టాదశ ప్రజలతో పాటు నగరం, మహాజనులు, కాంపులు, బలింజసెట్టులనే సమయాలను పేర్కొంటున్నాయి. నకరము ఒక వర్తక సంఘం. నగరం పన్నులు వసూలు చేసే పాలక సంస్థ. ఊరు గ్రామంలో అదే పని చేస్తుంది. మహాజనులు అనేది బ్రాహ్మణుల సమయం. కాంపులు అనేది పంట కాపుల సమయం. బలింజసెట్టులు అనేది అన్ని వర్గాల ప్రజలు వర్తక-వ్యాపారాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసుకున్న సంస్థ. ఆలయాల్లో సాని మున్నూర్వురు, శైవ సమయం అని ఉండేవి.

(మిగతా వచ్చేవారం)



డి. సత్యనారాయణ



విజయనగర రాజ్యారంభ కాలమునాటి వేషభూషాలంకరణాదులను తెలుపు వర్ణచిత్రములకు ప్రతికృతులు.

# కరెంట్ అఫైర్స్

## మహిళా హక్కులపై ఐక్యరాజ్యసమితి నివేదిక



ప్రపంచంలోని పలుదేశాల్లో మహిళల హక్కుల అమలు అంతంత మాత్రంగా ఉండటం శోచనీయమని ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన 'ఐక్యరాజ్యసమితి-మహిళ' సమర్పించిన తాజా నివేదిక పేర్కొంది. ప్రతిపాదనలు, కాగితాల్లో కనిపించే సమాన హక్కులు అమలులో అంతంత మాత్రంగా ఉండటం విచారకరమని వ్యాఖ్యానించింది. లింగవివక్షకు తావు లేకుండా వనితలకు కానికి సమాన హక్కులు కల్పిస్తున్న దేశాల కృషిని నివేదిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా వనితాలోకం ఆశించిన స్థాయిలో అవకాశాలను అందుకోలేక పోతోందని పేర్కొంది. నివేదికలోని ప్రధానాంశాలు ఇవి:

1. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు చేస్తున్న మహిళల్లో కనీసం 60 కోట్ల మంది ఏ మాత్రం ఉద్యోగ భద్రత అనేది లేకుండా భయం భయంగా పనిచేస్తున్నారు.
2. వీరికి కార్మిక చట్టాలు వర్తించడం లేదు. కార్యాలయాల్లో తీవ్రమైన వివక్ష ఎదుర్కొంటున్నారు.
3. నేటికీ ఎన్నో దేశాల్లో పురుషుల కంటే స్త్రీలు 10-30 శాతం తక్కువ వేతనాలు పొందుతున్నారు.
4. స్త్రీ లోకానికి మరింత శక్తినిచ్చే ఎన్నో చట్టపరమైన వెసులుబాట్లను కల్పించినప్పటికీ నేటికీ ఎంతో మంది మహిళలు ఇంటాబైటా పూర్తి ప్రతికూల వాతావరణం ఎదుర్కొంటున్నారు.
5. జీవిత భాగస్వాముల చేతిలో హింసలు పడుతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది.
6. పనిగట్టుకుని స్త్రీలపై కిరాతకమైన అత్యాచారాలు, దాడులు ఆధునిక సమాజ వైరుధ్యాలను కళ్లకు కడుతున్నాయి. ఈ పరిస్థితి మారాలి.
7. 1911 సంవత్సరంలో కేవలం రెండు దేశాల్లో మాత్రమే మహిళలకు ఓటు హక్కు ఉండేది.
8. ఆ తర్వాత అనూహ్య మార్పులు శరవేగంతో సంభవించి, మహిళ పరిస్థితి ఇప్పుడు విధాన నిర్ణేతల స్థాయికి చేరింది.
9. మహిళల పట్ల అన్ని రకాల వివక్షల నిర్మూలనపై సదస్సు తీర్మానాలను ప్రపంచ వ్యాప్తంగా 186 దేశాలు ఆమోదించడం ఆనందదాయకమైన పరిణామం.
10. అయితే ఇంకా జరగాల్సింది ఎంతో ఉందని ఐక్యరాజ్యమితి-మహిళ నివేదిక సూచించింది.

## దినకరన్‌కు అభిశంసన

సిక్కిమ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినకరన్‌కు పార్లమెంటులో అభిశంసనకు అడ్డంకులు తొలగిపోయాయి. అవినీతి, దుష్ప్రవర్తన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనపై రాజ్యసభలో అభిశంసన తీర్మానం నలుగుతోంది.



ఈ తీర్మానంలోని 12 అభియోగాలపై రాజ్యసభ నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు తాజాగా స్పష్టం చేసింది. కమిటీ విచారణ చెల్లదని ప్రకటించాలని జస్టిస్ దినకరన్ పెట్టుకున్న అర్జీని తోసిపుచ్చింది. ఆయన విచారణను ఆలస్యం చేసే ఎత్తుగడలకు పాల్పడుతున్నారని, జస్టిస్ జి.ఎస్. సింఘ్వి, జస్టిస్ సికె ప్రసాద్‌లతో కూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిటీ నుంచి సీనియర్ న్యాయవాది పిపి రావును తప్పించాలన్న విన్నపాన్ని మాత్రం మన్నించింది.

రాజ్యసభ నియమించిన త్రిసభ్య దర్యాప్తు కమిటీలో ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అఫ్తాబ్ ఆలం, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జెఎస్ కేహర్, సీనియర్ న్యాయవాది పిపి రావులు ఉన్నారు.

## వింబుల్డన్ విజేతలు

2011 సంవత్సరపు ప్రతిష్ఠాత్మక 125వ వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సెర్బియాకు చెందిన నోవాక్ జకోవిచ్ గెల్చుకున్నాడు. ఫైనల్‌లో డిఫెం



డింగ్ ఛాంపియన్ నాదల్‌ను 6-4, 6-1, 1-6, 6-3తో ఓడించాడు. వింబుల్డన్‌ను అందుకున్న తొలి సెర్బియన్‌గా రికార్డు సృష్టించాడు. అతను వింబుల్డన్ విజేతగా నిలవడం కూడా ఇదే తొలిసారి. మొత్తంగా అతనికిది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. 2008, 2011లో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్స్ గెల్చుకున్నాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం ఖాయం చేసుకున్నాడు. వింబుల్డన్ విజయంతో సగర్వంగా నెంబర్‌వన్ అందుకున్నాడు. ఈఏడాది ఇండియా వెల్స్, కీ బిస్కేన్, మాడ్రిడ్, రోమ్ టోర్నీల్లో నాదల్‌పై పైచేయి సాధించాడు. జకోవిచ్ ముద్దుపేరు నోల్. రఫెల్ నాదల్ బలం అతని బేస్‌లైన్ ర్యాలీలు. అన్ని వైపులా బంతిని అందుకోవడం, బ్యాక్‌హాండ్ వైపుగా కదిలి ఫోర్‌హ్యాండ్‌ను సంధించడం అతనికి వెన్నతో పెట్టిన విద్య. ఫెదరర్ ఆధిపత్యానికి నాదల్ ఈ విద్యతోనే చెక్ పెట్టాడు. ఐతే జకోవిచ్ కూడా ఈ మంత్రాన్నే పాటించాడు. బుల్ భారీ షాట్లను అన్ని మూలలా అవలీలగా అందుకుని తనదైన శైలిలోనే ఆడాడు. మాజీ వింబుల్డన్ ఛాంపియన్ బోరిస్ బెకర్ మాటల్లో చెప్పాలంటే, కోర్టులో అత్యంత వేగంగా కదిలే జకోవిచ్ గడ్డిపై జారిపోకుండా నియంత్రించుకోగలగడమే విజయాన్ని అందించింది. గత ఆరు నెలల్లో ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓటమి, ఎనిమిది ఫైనల్స్‌లో విజయంతో జకోవిచ్ శకం ప్రారంభమైందని చెప్పవచ్చు.

2011 ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను చెక్ సుందరి పెట్రో క్విటోవా సాధించింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో అందరి అంచనాలను తారుమారు చేస్తూ 6-3, 6-4 తో రష్యన్ రాకెట్ మరియా షరపోవాను చిత్తు చేసింది. గతంలో క్విటోవా ఎన్నడూ గ్రాండ్ స్లామ్ ఆడిన అనుభవం లేదు. క్విటోవా ఎడమచేతివాటం స్పిన్ సర్వీసులను తిప్పికొట్టడం ఎలాగో తెలీక షరపోవా తికమకపడింది. రెండో సెట్లోనూ ఆమె సర్వీసులు మెరుగుపడలేదు. అద్భుతమైన ఏస్‌తో క్విటోవా మ్యాచ్‌ను ముగించి నూతన ఛాంపియన్‌గా అవతరించింది. మార్టినా నవ్రతిలోవా తర్వాత ఓ ఎడమచేతి వాటం క్రీడాకారిణి మళ్లీ వింబుల్డన్ గెలవడం ఇదే తొలిసారి. అమెరికా సోదరులు బాబ్-మైక్ బ్రయాన్ 11వ గ్రాండ్ స్లామ్ సాధించి ఆసీస్ డబుల్స్ దిగ్గజాలు మార్క్ ఉడ్ ఫోర్డ్, టాడ్ ఉడ్‌బ్రిడ్జ్‌ల సరసన చేరారు. మహిళల డబుల్స్ ఫైనల్స్‌లో పెశెక్ (చెక్), స్రెబోత్నిక్ (స్లోవేకియా) జోడి విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇండో-రష్యన్ జోడీ భూపతి-ఎలెనా వెస్నినా మెల్జర్ (ఆస్ట్రియా)-ఇవెటా బెనెసోవా (చెక్) జోడీ ఓడించి, విజయం సాధించింది.

## చైనా కమ్యూనిస్టు పార్టీ @ 90

చైనాలోని అధికార కమ్యూనిస్టు పార్టీ 90 ఏళ్లను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్‌లో జరిగిన బహిరంగ సభలో అధ్యక్షుడు హుజింటావో కీలకోపన్యాసం చేశారు. దేశభక్తి గీతాలు, టీవీ కార్యక్రమాలు, పార్టీ ఘనతను చాటే గీతాల ప్రదర్శనల మధ్య ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. దేశంలో రాజకీయ సంస్కరణలు ప్రవేశపెడతామని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం, సైన్యంపై చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) పూర్తి నియంత్రణ కలిగి ఉంటుందని పేర్కొన్నారు. సైన్యంపై పూర్తి ఆధిపత్యం చెలాయించే పార్టీ ప్రాథమిక సూత్రాలకు మనం తప్పకుండా కట్టుబడి ఉండాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. సీపీసీ ప్రధాన కార్యదర్శి కూడా అయిన ఆయన దూరదృష్టితో త్వరగా రాజకీయ, నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పెరుగుతున్న అవినీతి మూలంగా పార్టీపై ప్రజలకు గల విశ్వాసం సన్నగిల్లుతుందని, వారి మద్దతు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తమకు అధికారం ప్రజల వల్లే దక్కిందని, దానిని ప్రజల సంక్షేమం కోసమే వినియోగించాలనే విషయాన్ని ఉన్నత స్థానాల్లోని అధికారులు మననం చేసుకోవాలని పేర్కొన్నారు. మావో జియా టోంగ్ 1976లో ప్రతిపాదించిన సోషలిస్టు సిద్ధాంతాలతో కూడిన చైనా విలక్షణతకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయంగా చైనాకు గల అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశం అనే ముద్రలో ఎలాంటి మార్పు రాలేదని, దేశంలోని సమస్యలను పరిష్కరించటానికి అభివృద్ధి ఇప్పటికీ కీలకమైన అంశమేనని వ్యాఖ్యానించారు. దేశంలో రాజకీయ సంస్కరణలు తెస్తామంటూనే బహుళ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను సీపీసీ తిరస్కరించింది. సీపీసీ నేతృత్వం కింద పనిచేసే బహుళ పార్టీ సహకార వ్యవస్థ ఏర్పడుతుందని వివరించింది. నూతన పార్టీల ఏర్పాటు అవసరం ఏ మాత్రం అవసరం లేదని సీపీసీ ఉన్నత అధికారి చెన్ జిక్సింగ్ తెలిపారు. ఏక పార్టీ, బహుళ పార్టీ వ్యవస్థల కన్నా ఈ సహకార వ్యవస్థ భిన్నమైంది అని ఆయన తెలిపారు. ఆర్థిక వృద్ధి విధానాన్ని ఆధునికీకరించటం, సామాజిక జీవనాన్ని మెరుగుపర్చటం, అవినీతి నిర్మూలన వంటి వాటిని పార్టీ లక్ష్యాలుగా పెట్టుకుందని వివరించారు. కొన్ని పాశ్చాత్య దేశాలు ఈ లక్ష్యాలు అసాధ్యమని భావిస్తున్నాయని, సంస్కరణల సందర్భంగా దేశంలో రాజకీయ సంక్షోభం తలెత్తుతుందని ఆశిస్తున్నాయని అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా మారే సీపీసీ వైఖరి, వివేకాన్ని అవి తక్కువగా అంచనా వేస్తున్నాయని తెలిపారు.




## మారన్ రాజీనామా

2జీ కుంభకోణం తాజాగా మరో కేంద్ర మంత్రిని బలితీసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర జౌళి శాఖ మంత్రి దయానిధి మారన్ తన పదవికి రాజీనామా చేశారు.



2జీ స్పెక్ట్రమ్ కేసుకు సంబంధించి సీబీఐ దాఖలు చేసిన స్థాయీ నివేదికలో ఆయన పేరును చేర్చడంతో మారన్ పదవి నుంచి వైదొలగక తప్పలేదు. ఇటీవల కేంద్ర మంత్రివర్గ సమావేశం ముగిసిన వెంటనే డీఎంకే అధినేత కరుణానిధి నుంచి ఆదేశాలు మేరకు మారన్ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసి తన రాజీనామాను అందజేశారు. మారన్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించిన వెంటనే 2జీ కేసులో ఆయనను సీబీఐ ప్రశ్నించే అవకాశం ఉంది. తదనంతరం అరెస్టు చేయవచ్చు.

దయానిధి మారన్ టెలికామ్ మంత్రిగా ఉన్న యుపీఏ-1 హయాంలో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న టెలికామ్ ప్రమోటర్ సి. శివశంకరన్ ఎయిర్‌సెల్‌లోని తన 74 శాతం వాటాను మలేసియా సంస్థ మాక్సిస్‌కు విక్రయించాలంటూ మారన్ ఒత్తిడి తెచ్చినట్లు సీబీఐ తన స్థాయీ నివేదికలో ఆరోపించింది. మారన్ కేంద్ర కేబినెట్ నుంచి వైదొలగడం నాలుగేళ్లలో ఇది రెండవసారి. కరుణ కుటుంబంలో విభేదాలు తలెత్తడంతో 2007లో దయానిధి మారన్‌ను క్రమశిక్షణ ఉల్లంఘన ఆరోపణలపై డీఎంకే కేంద్ర మంత్రివర్గం నుంచి ఉపసంహరించింది. 2009 ఎన్నికల్లో చెన్నై సెంట్రల్ నుంచి విజయం సాధించిన తర్వాత దయానిధికి మళ్లీ కేంద్ర మంత్రి పదవి వచ్చింది. అయితే ఈసారి జౌళిశాఖ ఇచ్చారు. 44 ఏళ్ల దయానిధి కరుణానిధికి అల్లుడు. మేనల్లుడు మురసోలి మారన్ కుమారుడు. దయానిధి మంచి వక్త, చదువరి. 2004లో జాతీయ రాజకీయాల్లోకి వచ్చారు. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణంలో ఇప్పటికే డిఎంకెకు చెందిన కనిమొళి, ఎ. రాజాలు ఇరుక్కొని తీహార్ జైలులో ఉన్న విషయం తెలిసిందే.

## 'అనంత' పద్మనాభస్వామి ఆలయం

తిరువనంతపురంలోని ప్రసిద్ధ అనంత పద్మనాభస్వామి ఆలయం ఒక్కసారిగా ప్రపంచంలోనే అత్యంత సంపదగల ఆలయంగా మారిపోయింది. ప్రపంచ సంచలన క్షేత్రంగా మారింది. ఆలయంలో బంగారురాశులు గల ఆరుమాళిగలను తెరిచి వాటిని లెక్కించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు న్యాయస్థానం నియోగించిన ఏడుగురు సభ్యుల కమిటీ కొన్ని రోజులు



పాటు సంపదను లెక్కించింది. ఆరు మాళిగల్లోని ఐదింటిని ఇంత వరకు తెరిచారు. ఆరవ గదికి నాగబంధం ఉండటంతో దానిని ఇంకా తెరవలేదు. ఈగదిని తెరిచేందుకు నిపుణుల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ఐదు రహస్య గదుల్లోని బంగారు రాశుల విలువ ఇప్పటికే లక్ష కోట్లు దాటిపోయింది. వీటికి ఉన్న పురాతత్వ విలువను కూడా పరిగణలోకి తీసుకుంటే ఈ ఆస్తి విలువ మరో పదిరెట్లు పెరిగిపోవటం తథ్యమని అంటారున్నారు.

అనంతపద్మస్వామి ఆలయంలోని రహస్య భూగృహాలను 'కల్లరాలు' అంటారు. వీటిలో దేవుని సంపద ఉందని తెలుసుగాని దాన్ని ఎన్నడూ లెక్కించింది లేదు. రాళ్లలో మూసి ఉండే ఈగదుల్లో కొన్నింటిని తెరిచి దాదాపు 150 ఏళ్లు అయింది. 1860లో కొన్నింటిని మూసివేశారు. 1950 దశకంలో కొన్నింటిని సీల్ చేశారు. స్వాతంత్ర్యానంతరం స్థానిక ఆలయాలను ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డులో విలీనం చేసినప్పటికీ పద్మనాభస్వామి ఆలయాన్ని మాత్రం రాజకుటుంబీకులు తమ పర్యవేక్షణ కిందే ఉంచుకున్నారు. ఆ కుటుంబానికి చెందిన చివరి రాజు చితిర తిరునాళ్ బలరామవర్మను అప్పటి ప్రభుత్వం రాజప్రముఖ్ (గవర్నర్ హోదాకు సమానం)గా గుర్తించింది. ఇప్పటికీ ట్రావెన్‌కోర్ రాజకుటుంబీకులే దీనికార్యనిర్వహణ ట్రస్టీలుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం 89 ఏళ్ల ఉత్తర్ దామ్ తిరునాళ్ మార్తాండ ట్రస్టీగా కొనసాగుతున్నారు. ఆలయ సంపద నిర్వహణలో అస్తవ్యస్తంగా ఉందని, దీన్ని గాడిలో పెట్టాలని ఇటీవల టిపి సుందర రాజన్ అనే న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఏడుగురు సభ్యుల కమిటీ లెక్కింపు ప్రారంభించింది. ఇప్పటికీ దేశంలో సంపన్న ఆలయం తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం. ఇప్పుడా స్థానాన్ని అనంత పద్మనాభ స్వామి ఆక్రమించింది. తిరుపతి తర్వాత షిర్డీలోని సాయి బాబా ఆలయం, పంజాబ్‌లోని అమృత్‌సర్ ఆలయం సంపన్న ఆలయాలుగా గుర్తింపు పొందాయి.

అనంతపద్మనాభ స్వామి విగ్రహాన్ని 12008 సాలగ్రామాలతో రూపొందించారు. ఇంత వరకు లభించిన వాటిల్లో బంగారు, వజ్రాభరణాలు, దేవతా ప్రతిమలు, కిరీటాలు, పచ్చరాళ్లు పొదిగిన నగలు, సంచుల కొద్దీ పురాతన బంగారు, వెండినాణేలు బయల్పడ్డాయి. ఈస్టిండియా కంపెనీ, నెపోలియన్ బోనాపార్టీ కాలాల నాటివీ కేజీల కొద్ది సంచుల్లో లభ్యమయ్యాయి. బంగారు గొలుసులు, బంగారు టెంకాయలు, స్వర్ణ శంఖాలు, ఇలా చిత్రవిచిత్రమైన పురాతన వస్తువులు ఎన్నో బయటబడ్డాయి.

## మరో నూతన దేశం దక్షిణ సూడాన్

ప్రపంచ చిత్రపటంపై నూతన దేశం ఆవిర్భవించింది. అదే దక్షిణ సూడాన్. 20 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఇది ఏర్పడింది. సూడాన్‌లో అంతర్యుద్ధంలో సుమారు 20 లక్షల మంది మరణించారు. దేశ రాజధాని జుబా లేదా కంపాలా. ఈదేశం ప్రపంచంలో 193వ దేశం. ఈ ఏడాది జనవరిలో రెఫరెండంలో 98.83 మంది స్వాతంత్ర్యానికి అనుకూలంగా ఓటు వేశారు. మొదటి అధ్యక్షుడిగా సల్వా కిర్ మయార్డిట్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ దేశంలో చమురు నిల్వలు అపారంగా ఉన్నాయి. అధికార భాషలు అరబిక్, ఇంగ్లీషు. మొత్తం జనాభా 82.60 లక్షలు.

# విశ్వదర్శిని
# పపువా న్యూగినియా



**ముఖ్యాంశాలు**

| | |
|---|---|
| నినాదం | : భిన్నత్వంలో ఏకత్వం |
| జాతీయ గీతం | : ఓ అరైజ్, ఆల్ యు సన్స్ |
| రాజధాని | : పోర్ట్ మోరెస్‌బి |
| అధికార భాషలు | : ఇంగ్లీష్, టోక్‌పిసిన్, హిరి మోటు |
| జాతీయత | : పపువ న్యూ గినియన్ |
| ప్రభుత్వం | : ఫెడరల్ కాన్‌స్టిట్యూషనల్ మోనార్కి అండ్ పార్లమెంటరీ డెమోక్రసీ |
| రాజు | : ఎలిజిబెత్ 2 |
| తాత్కాలిక ప్రధాన మంత్రి | : శామ్ అబల్ |
| స్వాతంత్ర్యం (ఆస్ట్రేలియా నుండి స్వీయ పాలన) | : 1973 |
| స్వాతంత్ర్య దినం | : సెప్టెంబర్ 16, 1975 |
| గవర్నర్ | : జనరల్ మైకేల్ ఓగియో |
| వైశాల్యం | : 4,62,840 చ.కి.మీ. |
| జలవనరు | : 2 శాతం |
| జనాభా | : 67,32,000 |
| జనసాంద్రత | : 14.5 ప్రతి చ.కి.మీ. |
| జిడిపి | : 14.947 బిలియన్ డాలర్లు |
| తలసరి ఆదాయం | : 2,300 డాలర్లు |
| మానవాభివృద్ధి సూచి స్థానం : | |
| కరెన్సీ | : పపువా న్యూ గినియన్ కినా |
| **వివిధ రంగాల్లో జిడిపి** | : వ్యవసాయం -032.2 శాతం, పరిశ్రమలు - 35.7 సేవ రంగం -32.1 శాతం |
| **కార్మిక బలగాలు** | : 3.809 మిలియన్లు, వ్యవసాయం -85 శాతం |
| **నిరుద్యోగిత** | : 1.8 శాతం |

**వ్యవసాయ ఉత్పత్తులు** : కాఫీ, కోకో, కాప్ర, పామ్ కెర్నల్స్, తేయాకు, చక్కెర, రబ్బర్, చిలకడదుంప, పండ్లు, కాయగూరలు, కోళ్ళ పరిశ్రమ,

**పరిశ్రమలు** : కోప్ర క్రషింగ్, పామ్ ఆయిల్ ప్రాసెసింగ్, ప్లై ఉడ్, బంగారు, వెండి, రాగి తవ్వకం, చముదు ఉత్పత్తి, పెట్రోలియం శుద్ధి, భవన నిర్మాణం, పర్యాటకం

**పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల రేటు** : 10 శాతం (2009)

**ఎగుమతులు** : 5.976 బిలియన్ డాలర్లు వస్తువులు, చమురు, బంగారం, రాగి ఖనిజం, కలప, పామ్‌ఆయిల్, కాఫీ, కోకో, క్రే ఫిష్, రొయ్యలు, ఆస్ట్రేలియా-30.05 శాతం, జపాన్ -7.48 శాతం,

**దిగుమతులు** : 3.547 బిలియన్ డాలర్లు వస్తువులు, యంత్రాలు, రవాణా పరికరాలు, రసాయనాలు, ఆస్ట్రేలియా -43.27 శాతం, చైనా -13.29 శాతం, సింగపూర్-9.5 శాతం, అమెరికా -6.4 శాతం, జపాన్ -4.62 శాతం

**విదేశీ మారకద్రవ్యం** : 3.017 బిలియన్



## చరిత్ర :

50 వేల ఏళ్ళ కిందటే ఈ ప్రాంతాల్లో జనావాసాలు ఉన్నట్లు ఇటీవల లభ్యమైన అవశేషాల ద్వారా తెలుస్తోంది. 50 వేల కిందట దక్షిణాఫ్రికా నుండి వలస వచ్చి ఆగ్నేయాసియాలో స్థిరపడిన వీరు తదనంతర కాలంలో న్యూగియాలో స్థిరపడ్డారు. ఆఫ్రికా, యురేసియాల తర్వాత ఆస్ట్రేలియా, న్యూ గినియాలోనే ఆధునిక మాన వుడు అడుగుపెట్టాడు. దాదాపు క్రీ.పూ 7వ శతాబ్దంలోనే ఇక్కడి ప్రజలు స్వతంత్రంగా వ్యవసాయం అభివృద్ధి చేశారు. 2500 ఏళ్ళ కిందట ఆస్ట్రోనేషియన్ భాషా వ్యవహర్తలు ఇక్కడకు వలసవచ్చిన తర్వాత పందుల పెంపకం, చేపలు పట్టడంలో టెక్నిక్స్, కుండల తయారీ ప్రారంభమయ్యాయి. పోర్చుగీసు పాలనలో ఈ దేశంలో చిలకుడ దుంప సాగు ప్రారంభమయ్యింది. నరహింసను కొన్ని సామాజిక తెగలలో పవిత్రకార్యంగా భావిస్తారు. పపువా సింధుశాఖలో హారి డాన్సీ 10వేల పుర్రెలను కనుగొన్నాడు. ఇప్పటికీ కొన్ని తెగలలో ఈ ఆచారం కొనసాగుతోంది.

దాదాపు 5 వేల ఏళ్ళ నుండి ఆగ్నేయాసియా దేశాల వ్యాపారులు ఈ దేశాన్ని సందర్శిస్తున్నప్పటికీ పోర్చుగీసు , స్పెయిన్ పరిశోధకులు తొలిసారిగా 1526, 1527 సంవత్సరాల్లో పశ్చిమభాగాన్ని గుర్తించారు. స్పెయిన్ పరిశోధకుడు నిగో అర్టిజ్ డి రెటెజ్ ఆఫ్రికాలోని గినియా తీరంలో కల ప్రజలను పోలిన వ్యక్తులను గుర్తించి ఆ ప్రాంతానికి న్యూ గినియా అని నామకరణం చేశాడు. 1884లో ఉత్తరార్ధ భాగం(జర్మన్ న్యూ గినియా) జర్మన్ ఆధిపత్యంలోనికి వచ్చింది

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో దక్షిణ భాగమైన బ్రిటిష్ న్యూ గినియాను ఆస్ట్రేలియా ఆక్రమించి, 1904లో దానిపేరును పపువాగా మార్చింది. పూర్వపు జర్మన్ న్యూ గినియాను పరిపాలించేందుకు లీగ్ ఆఫ్ నేషన్స్ ఆస్ట్రేలియాకు అనుమతినిచ్చింది. జనవరి 7, 1943లో ఆస్ట్రేలియా బలగాలు జపాన్ స్థావరాలపై దాడి చేశాయి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో (1942-1945)లో న్యూగియా దాడులు ప్రధానమైనవి. ఈ దాడుల్లో 2,16,000ల మంది ఆస్ట్రేలియా, అమెరికా, జపాన్, సైనికులు, నావికులు,వాయుసేనలు మరణించారు. ఈ యుద్ధం తర్వాత రెండు ప్రాంతాలు పపువా న్యూగియాగా అవతరించాయి. సెప్టెంబర్ 16, 1975లో ఈ దేశానికి ఆస్ట్రేలియా నుండి స్వాతంత్ర్యం లభించింది. అదే ఏడాది అక్టోబర్ 10న ఐక్యరాజ్యసమితి సభ్యత్వం లభించింది. 1975-76లో సంభవించిన వేర్పాటు వాదం కారణంగా ఆఖరి నిమిషంలో ముసాయిదా రాజ్యాంగంలో మార్పులు చేసి బొగన్‌విల్లేతోపాటు మరో 18 జిల్లాలను క్వాసి ఫెడరల్ స్టేటస్ హోదాను ఇచ్చింది. 1997వరకు కొన సాగిన ఈ తిరుగుబాటులో 20 వేల మంది చనిపోయారు. ఈ తిరుగుబాటు కారణంగా బోగన్‌విల్లే స్వతంత్రపతిపత్తి లభించి జోసెఫ్ కబుయి అధ్యక్షునిగా ఎంపికయ్యాడు. ఆయన తర్వాత అధ్యక్షుడైన జాన్ టబినమన్ 2008 డిసెంబర్ వరకు అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. 2008 ఎన్నికల్లో జేమ్స్ టెన్నిస్ అధ్యక్షుడయ్యాడు. మే 2009లో సంభవించిన చైనా వ్యతిరేక ఉద్యమంలో వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చైనా కంపెనీ నిర్మిస్తున్న నికెల్ కర్మాగారంలో పనిచేస్తోన్న చైనా, న్యూగినియా కార్మికుల మధ్య చెలరేగిన అల్లర్లు, చిన్న చిన్న వ్యాపారాలు చేస్తోన్న చైనీయులను కూడా స్థానికులు వ్యతిరేకించడం దీనికి ప్రధాన కారణం.

న్యూ గినియా ద్వీపంలో దాదాపుగా 700 భాషలు మాట్లాడే పాపువన్, మెలనేసియన్ నీగ్రిటోతెగల ప్రజలు అందరికంటే ముందుగా స్తిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగించారు. ఈ ద్వీపంలోని తూర్పు అర్ధభాగాన్ని మొదటిగా స్పెయిన్, పోర్చుగీస్ నావికులు 16వ శతాబ్దంలో కనుగొనగా , 1828లో జర్మనీ ఉత్తరతీరాన్ని ఆక్రమించగా 1906లో బ్రిటన్ దక్షిణ తీరాన్ని ఆక్రమించింది. 1906లో బ్రిటన్ అప్పుడే స్వాతంత్ర్యం పొందిన ఆస్ట్రేలియాకు, బ్రిటీష్ న్యూ గినియా హక్కులను బదిలీ చేయగా, ఆ తరువాత ఈ దీనిని పాపువా ప్రాంతంగా పేరు మార్చారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఆస్ట్రేలియా, జర్మనీ అధీనంలోని న్యూ గినియా (క్రైజర్ విల్ హెల్మ్ ల్యాండ్) ని ఆక్రమించిన తరువాత, నానాజాతి సమితి నుండి ఈ దీవి మాండేట్‌ని పొందింది. 1942లో జపాన్ సైన్యాలు న్యూ గినియా, పాపువాలోని కొంత ప్రాంతాన్ని ఆక్రమించగా, 1945లో ఆస్ట్రేలియా సైన్యాలు ఈ ప్రాంతాన్ని విముక్తి చేసిన తరువాత, ఈ దీవులు ఆస్ట్రేలియా పర్యవేక్షణలో ఐక్యరాజ్యసమితి ట్రస్టీషిప్ ప్రాంతాలుగా గుర్తింపబడినాయి. ఈ ప్రాంతాలన్నీ విలీనం చేయబడి పాపువా, న్యూ గినియా పేరు పొందటం జరిగింది.

1951లో ఆస్ట్రేలియా ఈ ప్రాంతానికి పరిమితస్తాయిలో స్వదేశీ పరిపాలన హక్కుల్ని ఆ తరువాత తొమ్మిది సంవత్సరాలకి అంతర్గత వ్యవహారాలలో స్వయం ప్రతిపత్తిని అనుమతించగా, చివరగా 1975 సెప్టెంబర్ లో పాపువా న్యూ గినియా బ్రిటన్ నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం పొందింది.

బోగన్ విల్లే ద్వీపంలో తొమ్మిది సంవత్సరాలపాటు జరిగిన వేర్పాటు ఉద్యమం రివల్యూషనరీ ఆర్మీకి చెందిన గెరిల్లాలు ఆస్ట్రేలియన్ల యాజమాన్యంలోని రాగి గనుల్ని ముట్టడించారు. దేశానికి ప్రధాన ఆర్థిక వనరుగా ఉన్న ఈ గనుల నుండి వచ్చే ఆదా యంలో బోగన్‌విల్లే దీవికి మరింత ఎక్కువ స్థాయిలో వాటా రావాలని గెరిల్లాలు భావించటం జరిగింది. 1990లో బోగన్ విల్లే తిరుగుబాటు దారులు, స్వాతంత్ర్యం ప్రకటించుకోగా, 1991లో శాంతి ఒప్పందం కుదిరేవరకు ప్రభుత్వం ఈ దీవిని దిగ్భంధం చేసింది. 1997లో పాపువా కిరాయి సైన్యాన్ని విని యోగించాలని ప్రయత్నించింది. భారీ స్తాయిలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు జరిగాయి. కిరాయి సైనిక ఒప్పందం రద్దయిన తరువాత 1998 ఏప్రిల్‌లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

1998 జులై 17న భూకంపం సంభవించి, ఉవ్వెత్తున అలలు రావటంతో పాపువా న్యూగినియా ఉత్తర తీం ప్రాంతానికి చెందిన 1500 మంది మరణించగా వేల మంది నిరాశ్రయులయ్యారు.

### భౌగోళిక నైసర్గిక స్వరూపం :

ఆస్ట్రేలియా దేశానికి, దాని ఇతర దీవులకు ఉత్తరంగా ఉండే న్యూ గినియా దీవిలోని తూర్పు అర్ధభాగమే పాపువా న్యూ గినియా దేశంగా పిలవబడుతున్నది. ఇండోనేషియాలో రాష్ట్రమైన పశ్చిమ పాపువా (ఇరియన్ జయా) ఈ దేశానికి పశ్చిమంగా ఉండగా, తూర్పు, ఉత్తర దిక్కుల్లో ఈ దేశానికి చెందిన మనస్, న్యూ బ్రిటన్, న్యూ ఐర్లాండ్, బోగన్ విల్లే దీవులున్నాయి. పాపువా న్యూ గినియా దేశంలోని లోతట్టు పర్వత ప్రాంతాలు ఈ మధ్య కాలంలోనే పరిశోధించటమైంది. ప్రధాన నదులైన సెపిక్, ఫ్లైలో పడవల ద్వారా సరుకుల రవాణా జరుగుతుంటుంది. న్యూగియా ద్వీపంలోని తూర్పు భాగంలో ఓషియానాలో దేశం న్యూ గినియా. అధికారికంగా న్యూ గినియా స్వతంత్ర్య రాజ్యంగా పిలుస్తారు.

ప్రపంచంలో భిన్న సంస్కృతి కల దేశాల్లో గినియా ఒకటి.7 లక్షల జనాభాలోనే 850 స్థానిక భాషలు మాట్లాడే ప్రజలతో కూడిన విభిన్న సాంప్రదాయ సమాజాలున్నాయి. ఇంకా వెలుగులోనికి రాని అనేక చెట్లు, జంతువుల నమూనాలు ఇక్కడ ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అత్యధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.





### ఆర్థిక వ్యవస్థ :

సహజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యధిక వ్యయంతో కూడుకొని ఉండటంతో, న్యాయ సమస్యల వల్ల ఖనిజ తవ్వకాల్లో ఈ దేశం వెనుకబడి ఉంది. 85 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముురు, రాగి, బంగారం ఎగుమతుల వల్ల 72 శాతం ఆదాయం లభిస్తుంది. కాఫీ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. కోకో, తేయాకు, నూనె ఉత్పత్తి ఈ దేశంలో ఎక్కువ. మాజీ ప్రధాని సర్ మెకెరె మోరౌటు ప్రభుత్వ సంస్థలకు సమగ్రతను పునర్ స్థిరత్వాన్ని సాధించేందుకు ప్రయత్నించారు. జాతీయ బడ్జెట్‌కు స్థిరత్వాన్ని తీసుకుని వచ్చేందుకు కూడా ప్రయత్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేసేందుకు కూడా ప్రయత్నించారు. 1997 ఒప్పందం ప్రకారం బొగన్ విల్లేలో నెలకొన్న వేర్పాటువాదం సమసి శాంతికుసుమాలు విరాజిల్లాయి. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, వరల్డ్ బ్యాంక్‌లనుండి అభివృద్ధి సహాయక రుణాలను పొంద టంలో ఈ దేశ ప్రతినిధులు కృతకృత్యులయ్యారు. ప్రస్తుత ప్రధాని సర్ మైకెల్ సొమారే పెట్టుబడి దారుల విశ్వాసాన్ని చూరగొనడంలోనూ, ప్రభుత్వ ఆస్తులను ప్రవేటీకరించ డంలోనూ, పార్లమెంట్ సభ్యుల మద్దతు పొందడంలోనూ దృష్టిని సారించారు.

### పర్యాటక కేంద్రాలు :

పోర్ట్ మార్స్‌బి, గొరొక, మదంగ, హెగెల్ పర్వతం, రబౌల్, కిర్‌స్టన్ బాస్క్ నేషనల్ బొటానికల్ గార్డెన్, బౌల్డర్స్ బీచ్, లైన్స్ హెడ్ పర్వతాలు, పగడపు దీవులు, అడ్మిరల్లీ, ట్రొబ్రియడ్ దీవులు, లూసియడ్ ద్వీప సమూహం, విల్‌హెల్మ్ శిఖరం(అత్యున్నత శిఖరం)

మానవాభివృద్ధి సూచి : 140

### సంస్కృతి :

దాదాపుగా 1000 సాంస్కృతిక సముదాయాలు ఇక్కడ ఉన్నట్లు అంచనా. ప్రతి సముదాయానికి ప్రత్యేకమైన భాష వ్యవస్థ, ప్రత్యేకమైన కళలు, నృత్యం, వస్త్రాలు, సంగీతం, గానం, వాస్తుకళలు అభివృద్ధి చెందాయి. గ్రామీణులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆహార సముపార్జనలో భాగంగా యామ్ వేళ్ళు వంటి వాటిని సేకరిస్తారు. వ్యవసాయం, చేపటుపట్టడం గౌరవమైన వృత్తులుగా భావిస్తారు. సెపిక్ నదీ ఒడ్డున సంప్రదాయబద్ధమైన దారుశిల్పాలను చెక్కుతారు.



# వాయిదా తత్వాన్ని వీడండి !

## స్టడీ మైండ్



డా॥ హిప్నో కమలాకర్
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్
సెల్: 9390044031

కనిమొళి బెయిల్ పిటీషన్ విచారణ వాయిదా....వంటి కాప్షన్‌లను ఇప్పుడు నిత్యం పేపర్లో చూస్తున్నాం. కోర్టు వారు అలా మాటిమాటికీ వాయిదా వేయడానికి వాళ్ళ కేవో చట్టపరమైన కారణాలు వుంటాయి. కోడిపుంజు లేస్తూనే కూత పెట్టినట్లు, కోర్టు గుమ్మం తీయగానే మనకు వినిపించే మొదటి పదం వాయిదా. ఈ జాడ్యం నల్లకోటు బాబులకే కాదు నిత్యజీవితంలో తొంబై శాతం మందికి సర్వ సాధారణమైన విషయం. దేనికైనా సరే, ఏమాత్రం మనకు తరతర భేదాలు లేవండోయ్ ! ఆమాట కొస్తే, మన స్వంత పనులను వాయిదా వేయడంలోనే మనం ఇంకాస్త ముందుటాం. ఈవారా, ఆవారా కలిపి రేపు చేసేద్దాం లెద్దూ ! అంటూ ఆవులించి పక్క ఎక్కేస్తాం. వాడుత్త బద్ధకస్తుడు ఏపనీ మొదలెట్టడు అంటాం కానీ, నిజానికి బద్ధకం కన్నా ప్రమాదకరమైంది, పనులు వాయిదా వేయడం. ఇలా పనులు వాయిదా వేయడానికి సుఖం మీద మోజో, మరొకటో కారణం అనుకుంటే పొర బాటే సుమా ! సుఖం అంటే ఏమిటో, నిద్ర అంటే ఏమిటో తెలియకుండా కష్టపడిపోయే వాళ్ళు సైతం ముఖ్యమైన పనులను వాయిదా వేసేస్తుంటారు. వారి జీవితాలను మలుపు తిప్పే గొప్పగొప్ప కార్యాలను చేయడంలో బద్ధకంగా వుంటారు. ప్రస్తుతం మనకున్న టైం వేస్ట్ కార్యక్రమాలలో బంగారు నంది గెలుచుకోగల సామర్థ్యం ఉంది. పనులు వాయిదా వేయడం అనేది జాడ్యమే. ఇది సైక్లోప్స్ (ఒంటి కన్ను రాక్షసుడు) కన్నా అతి భయంకరమైన కాల రాక్షసుడు అంటాడు
కరోల్‌హాల్‌సే. ఈ రాక్షసులు మనల్ని పట్టీపీడించడానికి గల కారణాలను ఆయన ఈ క్రింది విధంగా మనవి చేస్తున్నాడు.

### 1. ఫర్‌ఫక్టుగా ఉండాలనుకోవడం :

ఏ తప్పు చేయకూడదనే ఛాందసులు, ప్రతి పనినీ ఫెర్‌ఫెక్టుగా చేయాలనే తలంపు వున్నవారు ఈ పెర్ ఫక్షనిజానికి

> మన స్వంత పనులను వాయిదా వేయడంలోనే మనం ఇంకాస్త ముందుంటాం. ఈవారా, ఆవారా కలిపి రేపు చేసేద్దాంలెద్దూ...! అంటూ ఆవులించి పక్క ఎక్కేస్తాం. వాడు ఉత్త బద్ధకస్తుడు ఏ పనీ మొదలెట్టడు అంటాం కానీ, నిజానికి బద్ధకం కన్నా ప్రమాదకరమైంది పనులు వాయిదా వేయడం. ఇలా పనులు వాయిదా వేయడానికి సుఖం మీద మోజో, మరొకటో కారణం అనుకుంటే పొర బాటే సుమా ! సుఖం అంటే ఏమిటో తెలియకుండా కష్టపడిపోయే వాళ్ళు సైతం ముఖ్యమైన పనులను వాయిదా వేసేస్తుంటారు.



బలైపోయి అతి తేలికగా ఈ పనులు వాయిదా వేయడమనే జాడ్యానికి లోనవుతారు. వీళ్ల తమ బాధ్యతలను బరువులుగా పరిగణిస్తారు. పనుల్ని మొదలు పెడతారు. కానీ, ఆ పనులు తాము నిర్దేశించుకున్న ప్రమాణాలకు తగినట్టుగా వుండాలని భావిస్తూ మధ్యలోనే నిలిపివేసి, కాదు. ఆదర్శం కన్నా వాస్తవికత ముఖ్యం అన్న సంగతి గ్రహించాలి.

### 2. కాలమే సరిచేస్తుంది :

మనకు అంతగా నచ్చని బాధ్యతలను మనం నిర్వర్తించడానికి మనపొప్పదు. అంచేత వాటిని మనం ప్రస్తుతానికి వాయిదా వేస్తాం. పరిస్థితులు వాటంతట అవే సర్దుకుంటాయి లెమ్మని, కాలమే అన్నిటిని సరిచేస్తుందని మనకు మనం నచ్చచెప్పుకుని, చేయాల్సిన పనులను సింపుల్‌గా వాయిదా వేసి, మనకు నచ్చిన మరేదో టైమ్ వేస్ట్ పనుల్లో బిజీగా తరిగేస్తుంటాం. ఈ లోకంలో ఏదీ దానంతట అదే చక్కబడదు. డెవలప్‌కాదు. నాశనము కాదు. ఈ సత్యాన్ని గ్రహించి, అని వార్యమైన వాటిని, నిర్వహించే ప్రధాన బాధ్యతలను వదిలి పెట్టడం మానెయ్యాలి.

### 3. ఎలా మొదలుపెట్టాలో తెలియకపోవడం :

ఇది కూడా వాయిదా వేయడానికి ఒక కారణం. ఫలానా పనిని చేయడానికి కావల్సినంత పరిజ్ఞానం, సామర్థ్యం మనకు అట్టే లేదని, అది నేర్చుకోవడానికి, టైం పడుతుంది. దేనికైనా నిదానమే ప్రధానం అనే ఆలోచనలతో ఇలా చేయడం జరుగుతుంది.

ఏదో రకంగా మొదలు పెడితేనే కదా ఒక పని పూర్తయ్యేది. ప్రస్తుతానికి మనకు అంత శక్తి సామర్థ్యాలు లేవని అనుకోవడం మానేసి, చేయవల్సిన పనిని నిర్వహింపదగిన విభాగాలుగా మర్చుకోవాలి. రోజులో కనీసం, కొంత టైమన్నా దీనికి కేటాయించి, చేయవల్సిన పనిని పూర్తిచేసుకుంటూ పోవాలి.

### 4. డిసిప్లిన్ లేకపోవడం :

ప్రతి రోజు ఏదో ఒక కాల వ్యవధి పెట్టుకొని, క్రమశిక్షణగా పనిచేసే అలవాటు లేకపోవడం కూడా పనులు వాయిదా వేయడానికి ఒక కారణం కావచ్చని హాల్‌సే అంటారు. ఎపుడు పడితే అపుడు, ఎలాపడితే అలా, ఒక నియమ నిబంధన లేకుండా పనులు చేసే వాళ్లు ఈ జాబితాలోకి వస్తారు. పైగా ఏ పనైనా సరే పీకల దాకా వస్తే గానీ మొదలు పెట్టరు. ప్రెషర్ వుంటేనే నేను బెస్టుగా పనిచేస్తా ! అని తమకు తాము నచ్చచెప్పుకుంటారు. వీళ్లకి తమ టైంను తాము ఆర్గనైజ్ చేసుకోలేరు. ఫలితంగా ప్రయారిటైజేషన్ దెబ్బతింటుంది. ఏ పనిని ముందు చేయాలి, ఏ పనిని వెనకాల చేయాలి అనే వర్గీకరణ లేకుండా పోతుంది. అంచేత ఏ పనికైనా సరే డిసిప్లిన్ చాలా ముఖ్యం. చివరి దాకా ఊరికే గడిపేసి అప్పుడు మేల్కొని పని చేయడం మొదలుపెడితే మీరు అనుకున్నట్టే అది మీ ప్రమాణాలకు తగినట్లుగా పూర్తి కాదు అందుకే ప్రతి రోజు కొంత పని చొప్పున పూర్తి చేయడానికి ప్రయత్నించాలి.

## RRB, S.I, APPSC, Bank Exams: అర్థమెటిక్

### సామాన్య వడ్డీ
### Simple Interest

(గత వారం తరువాయి...)

**మీరు ప్రయత్నించండి.**

3. 1200 రూపాయలకు 5% వడ్డీ వంతున ఎన్ని సంవత్సరాలకాలానికి సామాన్యవడ్డీ 1440 అపుతుంది?

**మోడల్ – 4**

★ 5000 రూపాయలకు ఎంత శాతం వడ్డీ వంతున 4 సంవత్సరాలకాలానికి సామాన్యవడ్డీ 6000 అపుతుంది

P = రూ.5000,
A = 6000,
T = 4 సం॥
ఐన R =?

Short cut :

S.I = A-P
= రూ.6000 – రూ.5000
= రూ. 1000
4 సం॥ వడ్డీ ---- రూ.1000
1 సం॥ వడ్డీ ---- రూ.250
5000 --- 250
100 --- ?
= (100/5000) x250
= 5 %

**మీరు ప్రయత్నించండి.**

4. 8000 రూపాయలకు 6 % వడ్డీ వంతున ఎన్ని సంవత్సరాలకాలానికి సామాన్యవడ్డీ 10,400 అపుతుంది?

**మోడల్ –5**

★ 10000 రూపాయలకు 7% శాతం వడ్డీ వంతున 5 సంవత్సరాలకాలానికి సామాన్యవడ్డీ ఎంత అపుతుంది

P = రూ.1000, R = 7%,
T = 5 సం॥ ఐన A= ?

Short cut :

R=7% అనగా =రూ.100 అసలునకు
ఒక సం॥నకు రూ.7 వడ్డీ అని అర్థము
5 సం॥నకు 5x7 = రూ.35 వడ్డీ అగును
కనుక అసలు రూ.100+వడ్డీ రూ.35
= మొత్తము రూ. 135 అగును
100 ---- 35
10000 --- ? = (10000/100) x135
= రూ.13500

**మీరు ప్రయత్నించండి.**

5. 12000 రూపాయలకు 8% శాతం వడ్డీ వంతున 4 సంవత్సరాలకాలానికి సామాన్యవడ్డీ ఎంత అపుతుంది

**మీరు ప్రయత్నించండి.**

సమాధానాలు
1) రూ. 150
2) రూ. 700
3) 4 సం॥
4) 5%
5) రూ. 15840



కరేటి వెంకటస్వామి
సాధన కోచింగ్ సెంటర్,
సికింద్రాబాద్

## సైకాలజీ కౌన్సెలింగ్

**ప్రశ్న :** నేనిపుడు మెడిసిన్ చదువుతున్నాను. నాకున్న సమస్య ఏమిటంటే నేను సుధీర్ఘంగా చదువుకుంటున్నపుడు ఏమాత్రం డిస్టర్బ్ అయినా చాలు ఇక ఆరోజంతా నేను సరిగ్గా ఏకాగ్రత చూపలేకపోతున్నాను. ముఖ్యంగా స్టడి చేసేటపుడు ఈ ఇబ్బంది ఎక్కువగా వుంటుంది. ఒక ఒక సారి డిస్టర్బ్ అయితే మళ్ళీ ఏకాగ్రత కుదరదు. నేనేం చేయాలి ? – ప్రవలిక, కడప

**జవాబు :** ఇలా సులువుగా డిస్ట్రబ్ కావటం ఎటెన్షన్ స్పాన్ తక్కువగా వున్న వారిలో కన్పిస్తుంది. అయితే చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ సమస్యను తేలికగా అధిగమించవచ్చు. నువు చదువుకునేటపుడు ఎవరూ నిన్ను డిస్టర్బ్ చేయని ప్రదేశాన్ని ఎంచుకోవాలి. కనీసం రెండుమూడు గంటలదాకా మరో పని పెట్టుకో నవసరం లేని సమయాన్ని నువు స్టడి చేయడానికి ఎంచుకోవాలి. నీవు ప్రతిరోజు చదువుకునే ప్రదేశాన్ని లేదా నీ రూమ్‌ను నీ కుటుంబసభ్యులు గర్తించేలా వారికి సూచనలు ఇవ్వాలి. నువు స్టడి రూమ్‌లో వున్నంతవరకూ నిన్ను కదపకుండా చూసుకోవాలి. నీ మొబైల్ ఫోను కట్టేసుకోవాలి. అలాగే స్టడి చేస్తూ అపుడపుడు నీవు తీసుకునే స్వల్ప విరామాలకు కూడా చాలా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలి. ఒక నియమిత సమయంతో నీ దృష్టిని మరల్చే (ఉదా॥ నీకు సంగీతం అంటే బాగా ఇష్టం అనుకుందాం. నీవు తీసుకునే బ్రేక్ సమయంలో, పాటలు వినకూడదు ) పనులు చేయకూడదు. బజారుకు వెళ్ళి కూరగాయలు తేవడం, కాసేపు టి.వి న్యూస్ చూడడం, లేదా చిన్న కునుకు తీయడం, లేదా తేలిక పాటి ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలు చేయడం ద్వారా విరామ సమయాన్ని గడిపితే తిరిగి స్టడి మొదలు పెట్టినపుడు సులభంగా ఏకాగ్రతను సాధించగల్గుతావు.

నువు చదువుతున్నది మెడిసిన్ కాబట్టి మరింత ఎక్కువ శ్రద్ధతో చదవాల్సివుంటుంది. నీకు స్టడీస్ మీద రీ–ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంతో అవసరం. నువు వైద్యురాలిగా ఎంతో ఉజ్వలంగా రాణిస్తున్నట్టు నిన్ను నీవు ఊహించుకో. రేపటి నీ వైద్య వృత్తి నిన్ను ఉన్నత శిఖరాలను చేరుస్తుందని ప్రగాఢంగా విశ్వసించు. నువు నిర్మించుకోబోయే నీ స్వంత ఆసుపత్రి భవనం ఎలా వుండాలో ఊహించుకో. నీవు ఎటువంటి సంక్లిష్టమైన కేసులను నయం చేయదల్చుకున్నావో లిస్టు రాసుకో. అందుకు సంభందించిన దృశ్యాలు మనోఫలకం పై ప్రత్యక్ష్యమైనట్టు భావించు విరామ సమయాల్లో ఈ మెంటల్ ఎక్సర్‌సైజులు చేయడం ద్వారా మరింత ప్రేరణ కల్గుతుంది.

★ మీరు ఏకాగ్రతతో చదవలేకపోతున్నారా?
★ పరీక్షల్లో చదివింది గుర్తుకురావడం లేదా?
★ పరీక్షలంటే భయపడుతున్నారా? మానసికంగా కుంగిపోతున్నారా?
★ నెగిటివ్ ఆలోచనలతో సతమతమవుతున్నారా?

మీ సమస్యలకు పరిష్కారాలను ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్టు హిప్నో కమలాకర్ 'ప్రజ్ఞ' ద్వారా సూచిస్తారు.

మీ సమస్యలకు పరిష్కారాలను ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్టు హిప్నో కమలాకర్ 'ప్రజ్ఞ' ద్వారా సూచిస్తారు.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా :
'ప్రజ్ఞ' (ఎడ్యుకేషన్) డెస్క్
ఎడిటర్, సూర్య దినపత్రిక
సూర్య సౌథ, డోర్ నెం. 8-2-293/82/ఎ/22
ఫ్లాట్ నెం. 22, రోడ్ నెం. 5
జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 33
Email : pragna@suryaa.com

# APTET- 2011 HINDI MATERIAL

## APTET PAPER -2 (HINDI LANGUAGE)

### क्रिया

**क्रिया-** जिस शब्द अथवा शब्द-समूह के द्वारा किसी कार्य के होने अथवा करने का बोध हो उसे क्रिया कहते हैं। जैसे-

(1) गीता नाच रही है।

(2) बच्चा दूध पी रहा है।

(3) राकेश कॉलेज जा रहा है।

(4) गौरव बुद्धिमान है।

(5) शिवाजी बहुत वीर थे।

इनमें 'नाच रही है', 'पी रहा है', 'जा रहा है' शब्द कार्य-व्यापार का बोध करा रहे हैं। जबकि 'है', 'थे' शब्द होने का। इन सभी से किसी कार्य के करने अथवा होने का बोध हो रहा है। अतः ये क्रियाएँ हैं।

धातुक्रिया का मूल रूप धातु कहलाता है। जैसे-लिख, पढ, जा, खा, गा, रो, पा आदि। इन्हीं धातुओं से लिखता, पढ़ता, आदि क्रियाएँ बनती हैं।

☞ **क्रिया के भेद- क्रिया के दो भेद हैं-**

(1) अकर्मक क्रिया। (2) सकर्मक क्रिया।

**1. अकर्मक क्रियाजिन** क्रियाओं का फल सीधा कर्ता पर ही पड़े वे अकर्मक क्रिया कहलाती हैं। ऐसी अकर्मक क्रियाओं को कर्म की आवश्यकता नहीं होती। अकर्मक क्रियाओं के अन्य उदाहरण हैं-

(1) गौरव रोता है।

(2) साँप रेंगता है।

(3) रेलगाड़ी चलती है।

**कुछ अकर्मक क्रियाएँ-** खेलना, अकड़ना, डरना, बैठना, हँसना, उगना, जीना, दौड़ना, रोना, ठहरना, चमकना, डोलना, मरन आदि।

**2. सकर्मक क्रिया** जिन क्रियाओं का फल (कर्ता को छोड़कर) कर्म पर पड़ता है वे सकर्मक क्रिया कहलाती हैं। इन क्रियाओं में कर्म का होना आवश्यक हैं, सकर्मक क्रियाओं के अन्य उदाहरण हैं-

(1) मैं लेख लिखता हूँ।

(2) रमेश मिठाई खाता है।

**3.द्विकर्मक क्रिया-** जिन क्रियाओं के दो कर्म होते हैं, वे द्विकर्मक क्रियाएँ कहलाती हैं। द्विकर्मक क्रियाओं के उदाहरण हैं-(1) मैंने श्याम को पुस्तक दी।

(2) सीता ने राधा को रुपये दिए।

ऊपर के वाक्यों में 'देना' क्रिया के दो कर्म हैं। अतः देना द्विकर्मक क्रिया हैं।

➢ **प्रयोग की दृष्टि से क्रिया के भेदप्रयोग की दृष्टि से क्रिया के निम्नलिखित पाँच भेद हैं-**

**1.सामान्य क्रिया-** जहाँ केवल एक क्रिया का प्रयोग होता है वह सामान्य क्रिया कहलाती है। जैसे-

1. आप आए।

2.वह नहाया आदि।

**2.संयुक्त क्रिया-** जहाँ दो अथवा अधिक क्रियाओं का साथ-साथ प्रयोग हो वे संयुक्त क्रिया कहलाती हैं। जैसे-

1.सविता महाभारत पढ़ने लगी।

2.वह खा चुका।

**3.नामधातु क्रिया-** संज्ञा, सर्वनाम अथवा विशेषण शब्दों से बने क्रियापद नामधातु क्रिया कहलाते हैं। जैसे-हथियाना, शरमाना, अपनाना, लजाना, चिकनाना, झुठलाना आदि।

**4.प्रेरणार्थक क्रिया-** जिस क्रिया से पता चले कि कर्ता स्वयं कार्य को न करके किसी अन्य को उस कार्य को करने की प्रेरणा देता है वह प्रेरणार्थक क्रिया कहलाती है। ऐसी क्रियाओं के दो कर्ता होते हैं- (1) प्रेरक कर्ता- प्रेरणा प्रदान करने वाला। (2) प्रेरित कर्ता-प्रेरणा लेने वाला। जैसे-श्यामा राधा से पत्र लिखवाती है। इसमें वास्तव में पत्र तो राधा लिखती है, किन्तु उसको लिखने की प्रेरणा देती है श्यामा। अतः 'लिखवाना' क्रिया प्रेरणार्थक क्रिया है। इस वाक्य में श्यामा प्रेरक कर्ता है और राधा प्रेरित कर्ता।

**5.पूर्वकालिक क्रिया-** किसी क्रिया से पूर्व यदि कोई दूसरी क्रिया प्रयुक्त हो तो वह पूर्वकालिक क्रिया कहलाती है। जैसे- मैं अभी सोकर उठा हूँ। इसमें 'उठा हूँ' क्रिया से पूर्व 'सोकर' क्रिया का प्रयोग हुआ है। अतः 'सोकर' पूर्वकालिक क्रिया है।

**विशेष-** पूर्वकालिक क्रिया या तो क्रिया के सामान्य रूप में प्रयुक्त होती है अथवा धातु के अंत में 'कर' अथवा 'करके' लगा देने से पूर्वकालिक क्रिया बन जाती है। जैसे-

(1) बच्चा दूध पीते ही सो गया।

(2) लड़कियाँ पुस्तकें पढ़कर जाएँगी।

**अपूर्ण क्रिया**कई बार वाक्य में क्रिया के होते हुए भी उसका अर्थ स्पष्ट नहीं हो पाता। ऐसी क्रियाएँ अपूर्ण क्रिया कहलाती हैं। जैसे-गाँधीजी थे। तुम हो। ये क्रियाएँ अपूर्ण क्रियाएँ है। अब इन्हीं वाक्यों को फिर से पढ़िए-

गांधीजी राष्ट्रपिता थे। तुम बुद्धिमान हो।

इन वाक्यों में क्रमशः 'राष्ट्रपिता' और 'बुद्धिमान' शब्दों के प्रयोग से स्पष्टता आ गई। ये सभी शब्द 'पूरक' हैं।

अपूर्ण क्रिया के अर्थ को पूरा करने के लिए जिन शब्दों का प्रयोग किया जाता है उन्हें पूरक कहते हैं।

### ☞ क्रिया-विशेषण

**क्रिया-विशेषण-** जो शब्द क्रिया की विशेषता प्रकट करते हैं वे क्रिया-विशेषण कहलाते हैं। जैसे- 1.सोहन सुंदर लिखता है। 2.गौरव यहाँ रहता है। 3.संगीता प्रतिदिन पढ़ती है। इन वाक्यों में 'सुन्दर', 'यहाँ' और 'प्रतिदिन' शब्द क्रिया की विशेषता बतला रहे हैं। अतः ये शब्द क्रिया-विशेषण हैं।

**अर्थानुसार क्रिया-विशेषण के निम्नलिखित चार भेद हैं-**

1. कालवाचक क्रिया-विशेषण। 2. स्थानवाचक क्रिया-विशेषण। 3. परिमाणवाचक क्रिया-विशेषण। 4. रीतिवाचक क्रिया-विशेषण।

**1.कालवाचक क्रिया-विशेषण-** जिस क्रिया-विशेषण शब्द से कार्य के होने का समय ज्ञात हो वह कालवाचक क्रिया-विशेषण कहलाता है। इसमें बहुधा ये शब्द प्रयोग में आते हैं- यदा, कदा, जब, तब, हमेशा, तभी, तत्काल, निरंतर, शीघ्र, पूर्व, बाद, पीछे, घड़ी-घड़ी, अब, तत्पश्चात, तदनंतर, कल, कई बार, अभी फिर कभी आदि।

**2.स्थानवाचक क्रिया-विशेषण-** जिस क्रिया-विशेषण शब्द द्वारा क्रिया के होने के स्थान का बोध हो वह स्थानवाचक क्रिया-विशेषण कहलाता है। इसमें बहुधा ये शब्द प्रयोग में आते हैं- भीतर, बाहर, अंदर, यहाँ, वहाँ, किधर, उधर, इधर, कहाँ, जहाँ, पास, दूर, अन्यत्र, इस ओर, उस ओर, दाएँ, बाएँ, ऊपर, नीचे आदि।

**3.परिमाणवाचक क्रिया-विशेषण-**जो शब्द क्रिया का परिमाण बतलाते हैं वे 'परिमाणवाचक क्रिया-विशेषण' कहलाते हैं। इसमें बहुधा थोड़ा-थोड़ा, अत्यंत, अधिक, अल्प, बहुत, कुछ, पर्याप्त, प्रभूत, कम, न्यून, बूँद-बूँद, स्वल्प, केवल, प्रायः अनुमानतः, सर्वथा आदि शब्द प्रयोग में आते हैं।

कुछ शब्दों का प्रयोग परिमाणवाचक विशेषण और परिमाणवाचक क्रिया-विशेषण दोनों में समान रूप से किया जाता है। जैसे-थोड़ा, कम, कुछ काफी आदि।

**4.रीतिवाचक क्रिया-विशेषण-** जिन शब्दों के द्वारा क्रिया के संपन्न होने की रीति का बोध होता है वे 'रीतिवाचक क्रिया-विशेषण' कहलाते हैं। इनमें बहुधा ये शब्द प्रयोग में आते हैं- अचानक, सहसा, एकाएक, झटपट, आप ही, ध्यानपूर्वक, धड़ाधड़, यथा, तथा, ठीक, सचमुच, अवश्य, वास्तव में, निस्संदेह, बेशक, शायद, संभव है, कदाचित्, बहुत करके, हाँ, ठीक, सच, जी, जरूर, अतएव, किसलिए, क्योंकि, नहीं, न, मत, कभी नहीं, कदापि नहीं आदि।

## AP TET (HINDI) MODEL QUESTIONS

1.जिस शब्द अथवा शब्द-समूह के द्वारा किसी कार्य के होने अथवा करने का बोध हो उसे ----कहते हैं?

1.क्रिया 2.क्रिया-विशेषण 3.सर्व नाम 4.संज्ञा

2.मोह्नी गाती है।इस वाक्य में क्रिया शब्द –है ?

1.गाती 2.मोह्नी 3.गाना है 4.मोह्नी

3.क्रिया के भेद-कर्म के आधार पर –हैं ?

1. पांच 2.तीन 3.चार 4. दो

4.जिस क्रिया का फल सीधा कर्ता परही पड़े वे-कहलाती हैं?

1.अकर्मक क्रिया 2.सकर्मक क्रिया

3.अपूर्ण क्रिया 4.संयुक्त क्रिया

5. अकर्मक क्रिया के लिए उदहारण वाक्य --?

1.ऊंट दौड रहा है। 2.पक्षी उड़ रहे हैं

3.मोह्न पढ रहा है 4.उपरोक्त सभी

6.सोह्न पानी पी रहा है । इस वाक्य में कर्म –है ?

1.सोह्न 2.पानी 3.पीना 4.रहा है

7.मालिक ने नौकर से पानी मंगवाया। इस वाक्य में प्रयुक्त कर्म----हैं ?

1.नौकर 2.पानी 3. 1& 2 4.मालिक

8.जो क्रियाएँ एक नहीं, दो कर्मो के साथ संयुक्त होने पर पूर्ण अर्थ प्रदान करती हैं,उन्हें--क्रियाएँ कहा जाता है ?

1.पूर्ण एकार्मक 2.पूर्ण द्विकर्मक

3.अपूर्ण सकर्मक 4.अपूर्ण अकर्मक

9.जिस क्रिया से पता चले कि कर्ता स्वयं कार्य को न करके किसी अन्य को उस कार्य को करने की प्रेरणा देता है वह कह्लाती है।

1.एकार्मक क्रिया 2.प्रेरणार्थक क्रिया

3.द्विकर्मक क्रिया 4.कोई नहीं

10.जोशब्द क्रिया की विशेषता प्रकट करते हैं,वे कहलाते हैं?

1.सर्वनाम 2. क्रिया-विशेषण 3. संज्ञा 4.क्रिया

11.संगीता प्रतिदिन पढ़ती है। वाक्य में क्रिया–विशेषण है ?

1.पढ़ती है 2. गीता 3.प्रतिदिन 4.कोई नहीं

12.अर्थानुसार क्रिया-विशेषण के--भेद हैं?

1.दो 2.पांच 3.चार 4.छे

13.थोड़ा-थोड़ा, अत्यंत, अधिक, अल्प आदि क्रिया–विशेषण --- कहलाते हैं ?

1.कालवाचक 2.स्थानवाचक 3.परिमाणवाचक 4.रीतिवाचक

14.जिस क्रिया-विशेषण शब्द द्वारा क्रिया के होने के स्थान का बोध हो वह --कहलाता है?

1.कालवाचक क्रिया-विशेषण 2.स्थानवाचक क्रिया-विशेषण

3.परिमाणवाचक क्रिया-विशेषण 4.रीतिवाचक क्रिया-विशेषण

**ANSWERS**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1-1 | 2-1 | 3-4 | 4-1 | 5-4 | 6-2 | 7-3 |
| 8-2 | 9-2 | 10-2 | 11-3 | 12-3 | 13-3 | 14-2 |

TET HINDI MATERIAL
( previous issues)
VISIT **www.suryaa.com**



**Md.Munvar Ali,** M.A,HPT
Hindi Pandit, KarimNagar

# TET SPECIAL MATHS

# సమితులు - సంబంధాలు

## సమితులు

**సమితి:** సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. సమితులను a, b, c, .... అనే ఆంగ్ల పెద్ద అక్షరాలచే సూచిస్తారు.

{ } ను సమితి గుర్తు అంటారు.

**ఉదా:** N = {1, 2, 3, ...}

**మూలకాలు:** సమితిలోని వస్తువులను మూలకాలు అంటారు. వీటిని ఆంగ్ల చిన్న అక్షరాలచేత సూచిస్తారు.

**ఉదా:** A = {a, e, i, o, u}

**కార్డినల్ సంఖ్య:** సమితిలోని మూలకాల సంఖ్యను కార్డినల్ సంఖ్య అంటారు. A అనేది ఒక సమితి అయిన దానిలోని మూలకాల సంఖ్య (కార్డినల్ సంఖ్య)ను n(A) అని సూచిస్తారు.

**ఉదా:** A = {a, b, c, d}

n(A) = 4

- సమితులను ముఖ్యంగా 2 రకాలుగా విభజించవచ్చు. అవి 1) పరిమిత సమితులు
  2) అపరిమిత సమితులు
- **పరిమిత సమితి:** ఒక సమితిలోని మూలకాలు లెక్కించుటకు వీలైన లేదా పరిమితమైన అటువంటి సమితిని పరిమిత సమితి అంటారు.
  **ఉదా:** వారం నందలి రోజుల సమితి.
- **అపరిమిత సమితి:** ఒక సమితిలోని మూలకాలు లెక్కించుటకు వీలుకాకున్న లేదా అపరిమితమైన అటువంటి సమితిని అపరిమిత సమితి అంటారు.
  **ఉదా:** సహజ సంఖ్యల సమితి.

**విభిన్న రకాల సమితులు:**

- **ఏక మూలక సమితి:** ఒకే ఒక్క మూలకం గల సమితిని ఏక మూలక సమితి అంటారు.
  **ఉదా:** సరి ప్రధాన సంఖ్యల సమితి
- **శూన్య సమితి:** ఎటువంటి మూలకాలు లేని సమితిని శూన్యసమితి అంటారు. దీనిని ϕ (ఫై) గుర్తుచే సూచిస్తారు. $\therefore \phi = \{\ \}$
- **సమసమితులు:** రెండు సమితులు ఒకే రకమైన మూలకాలను కల్గిఉంటే వాటిని సమసమితులు అంటారు.
  **ఉదా:** A = {1, 2, 3}  B = {1, 2, 3}
  $\therefore$ A = B
- **తుల్యసమితులు:** రెండు సమితులలోని మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
  **ఉదా:** A = {1, 2, 3, 4}  B = {a, b, c, d}
  n(A) = n(B) = 4 కనుక
  A, B లు తుల్య సమితులు
  **గమనిక:** 1) ప్రతీ రెండు సమ సమితులు తుల్యసమితులవుతాయి. విపర్యయం నిజం కాదు.
- **ఉప సమితి:** A, B లు రెండు సమితులై, A లోని ప్రతి మూలకం B లో ఉంటే Aను Bకు ఉపసమితి అంటారు. దీనిని 'A ⊂ B' అని సూచిస్తారు.
  ఉపసమితి గుర్తు : ⊂ (sub - set)
  **ఉదా:** A = {1, 2, 3}  B = {1, 2, 3, 4, 5}
  A ⊂ B కాని B ⊂ A కాదు
  B ⊃ A (B is super set of A)
- **విశ్వసమితి:** అన్ని మూలకాలు గల సమితిని విశ్వసమితి లేదా సార్వత్రిక సమితి అంటారు.దీనిని μ (మ్యూ) గుర్తుచే సూచిస్తారు.
  **గమనిక:** 1) ప్రతి సమితి ఒక సముదాయం. దీని విపర్యయం నిజం కాదు.
  2) x అనే మూలకం A అను సమితికి చెందినచో x∈A అని, చెందనిచో x∉A అని సూచిస్తారు.
- **సమితుల పరిక్రియలు:** సమితుల పరిక్రియలు నాలుగు.అవి
  1) సమ్మేళనము (Union)
  2) ఛేదనము (Intersection)
  3) భేదము (Minus)
  4) పూరకము (Complement)
- A ∪ B : A లోని, Bలోని రెండింటిలోని మూలకాల సముదాయమే A ∪ B
  $\therefore$ A ∪ B = {x : x∈A లేదా x∈B}
- A ∩ B : A లోని మరియు B లోని ఉమ్మడి మూలకాల సమితిని A ∩ B అంటారు.
  $\therefore$ A ∩ B = {x : x∈A లేదా x∈B}
- A - B : Aలో ఉండి, Bలో లేనట్టి సమితిని A - B అంటారు.
  $\therefore$ A - B = {x : x∈A మరియు x∉B}
- A' (A యొక్క పూరకము) : విశ్వ సమితిలో ఉండి A లో లేని మూలకాల సమితిని A' అంటారు.
  $\therefore$ A' = μ - A
- **సమితుల సౌష్ఠవ భేదము:** A - B, B - A ల సమ్మేళన సమితిని సమితుల సౌష్ఠవ భేదము అంటారు. దీనిని A Δ B (A డెల్టా B) చే సూచిస్తారు.
  $\therefore$ A Δ B = (A - B) ∪ (B - A)
  (లేదా)
  A Δ B = (A ∪ B) – (B ∩ A)
- **వియుక్త సమితులు:** A, B లు రెండు శూన్యేతర సమితులు అయి A, Bలలో ఎలాంటి ఉమ్మడి మూలకాలు లేకుంటే వాటిని వియుక్త సమితులు అంటారు.
  $\therefore$ A ∩ B = ϕ ⇔ A, B లు వియుక్త సమితులు
- n(A) = m అయిన సమితి A కు గల ఉపసమితుల సంఖ్య = $2^m$
- n(A) = m అయిన సమితి A కు గల క్రమోప సమితుల సంఖ్య = $2^m - 1$
- **ఘాత సమితి** (Power set) : ఒక సమితికి గల ఉప సమితులన్నింటినీ మూలకాలుగా కల్గిన సమితిని ఆ సమితికి ఘాత సమితి అంటారు.
- A అనేది ఒక సమితి అయిన దాని ఘాత సమితిని p(A) అని సూచిస్తారు.
  **గమనిక:** n(A) = m అయిన దాని (Aయొక్క) ఘాత సమితి p(A) లో గల మూలకాల సంఖ్య = $2^m$
  **ఉదా:** A = {1, 2, 3}
  n(A) = 3 కనుక Aకు గల ఉపసమితులు= $2^3$ = 8
  $\therefore$ p(A) = {{1}, {2}, {3}, {1, 2}, {1, 3}, {2, 3}. {1, 2, 3}, { }}
  n(p(A) = 8

**గమనిక:** 1) ప్రతి సమితి దానికదే ఉపసమితి.
2) శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

## సంబంధాలు

**క్రమయుగ్మం :**

ప్రత్యేక క్రమంలో అమర్చిన మూలకాల జత (a, b) ను క్రమయుగ్మం అంటారు.

- క్రమయుగ్మం (a, b)లో 'a' ను ప్రథమ నిరూపకమనీ, 'b' ను ద్వితీయ నిరూపకమని అంటారు.
- (a, b) = (c, d) అయితే a = c మరియు b = d అవుతుంది.
- a = b అయినప్పుడు మాత్రమే (a, b) = (b, a) అగును.

**కార్టీజియన్ లబ్ధం:**

A, B లు రెండు సమితులు. a∈A మరియు b∈B అయ్యేటట్లు రాసిన క్రమయుగ్మాలన్నింటినీ కల్గిన సమితిని A, Bల కార్టీజియన్ లబ్ధం అంటారు. A, Bల కార్టీజియన్ లబ్ధాన్ని "A×B" (A క్రాస్ B) తో సూచిస్తారు.

$\therefore$ A × B = {(a, b) : a∈A మరియు b∈B

- A×B ≠ B×A
- n(A) = p మరియు n(B) = q అయితే n(A×B) = pq
- A, Bలలో ఏ ఒక్కటి శూన్యసమితి అయినా A×B వ్యవస్థితం కాదు. అలాగే n(A×B) = 0 అగును.
- A× (B∪C) = (A×B) ∪ (A×C)
- (A∪B) × C  (A×C) ∪ (B×C)
- A × (B∩C) = (A×B) ∩ (A×C)
- (A∩B) × C = (A×C) ∩ (B×C)

**సంబంధము:**

క్రమయుగ్మాలు గల సమితిని సంబంధము అంటారు. దీనిని 'R' తో సూచిస్తారు.

R = {(a, b) : a∈A, b∈B}

**సంబంధము యొక్క ప్రదేశము, వ్యాప్తి:**

ఒక సంబంధములోని అన్ని క్రమయుగ్మాలలోని ప్రథమ నిరూపకములన్నింటిని కల్గిన సమితిని ఆ సంబంధపు ప్రదేశము అంటారు. అన్ని క్రమయుగ్మాలలోని ద్వితీయ నిరూపకములన్నింటిని కల్గిన సమితిని ఆ సంబంధపు వ్యాప్తి అంటారు.

**ఉదా:** R = {(1, 2) (2, 3) (3, 4)} ఒక సంబంధం అయిన R ప్రదేశం = {1, 2, 3}

R వ్యాప్తి = {2, 3, 4}

**సంబంధాలను సూచించు పద్ధతులు:**

1. జాబితా రూపం (లేక) రోస్టర్ రూపం
2. సమితి నిర్మాణ రూపం
3. బాణ చిత్రాలు
4. వృక్ష చిత్రాలు
5. రేఖా చిత్రాలు

**విలోమ సంబంధం:**

A నుండి B కి R ఒక సంబంధం అనుకుంటే, R లోని ప్రతి క్రమయుగ్మంలోని ప్రథమ, ద్వితీయ నిరూపకాలను తారుమారు చేయడం వల్ల B నుండి A కి ఒక కొత్త సంబంధం వస్తుంది. ఈ సంబంధాన్ని 'R' యొక్క విలోమ సంబంధం అంటారు. R అనేది సంబంధమైతే $R^{-1}$ దాని విలోమ సంబంధం అవుతుంది.

(x, y) ∈ R అయిన (y, x) ∈ $R^{-1}$

i.e. $R^{-1}$ = {(y, x) : (x, y) ∈ R}

**గమనిక:** 1. R ప్రదేశం = $R^{-1}$ వ్యాప్తి
2. R వ్యాప్తి = $R^{-1}$ ప్రదేశం

- A × (B - C) = (A×B) - (A×C)
- n(A×B) = n(A) × n(B)
- సంబంధం అనేది కార్టీజియన్ లబ్ధానికి ఉపసమితి.
- R⊂ A×B అయిన Rని A నుండి Bకి ఒక సంబంధం అంటారు.
- R⊂ A×A అయిన Rని Aలో సంబంధం అంటారు.

**సంబంధాలలో రకాలు**

- **ఏక-ఏక (అన్వేక) సంబంధం:**
  సమితి A లోని ఒక మూలకం సమితి Bలోని ఒకే ఒక మూలకంతో జతపరచబడిన అట్టి సంబంధాన్ని ఏక-ఏక సంబంధం అని అంటారు.




- **ఏక-బహు సంబంధము:**
  సమితి Aలోని ఒక మూలకం, సమితి B లోని ఒకటి కంటే ఎక్కువ మూలకాలతో జతపరచబడిన, అట్టి దానిని ఏక-బహు సంబంధం అంటారు.




- **బహు-ఏక సంబంధము:**
  సమితి Aలోని మూలకాలలో ఒకటి కంటే ఎక్కువ మూలకములను, సమితి B లోని ఒకే మూలకముతో జతపరచినట్టి సంబంధాన్ని బహు-ఏక సంబంధము అని అంటారు.




- **బహు-బహు సంబంధము:**
  సమితి Aలోని ఒకటి కంటే ఎక్కువ మూలకాలను, సమితి Bలోని ఒకటి కంటే ఎక్కువ మూలకాలతో జతపరచినట్టి సంబంధాన్ని బహు-బహు సంబంధము అని అంటారు.
- **పరావర్తన సంబంధము:**
  Aలో ఒక సంబంధం R. ప్రతి a∈A కి (a, a) ∈R అయితే 'R'ను పరావర్తన సంబంధం అంటారు.
- **సౌష్ఠవ సంబంధము:**
  Aలో ఒక సంబంధము R. (a, b) ∈R అయినప్పుడల్లా (b, a) ∈R అయితే 'R'ను సౌష్ఠవ సంబంధము అంటారు.
- **ప్రతి సౌష్ఠవ సంబంధము:**
  Aలో ఒక సంబంధము R. (a, b) ∈R అయినప్పుడల్లా (b, a) ∈R అయి a = b ఐతే 'R'ను ప్రతి సౌష్ఠవ సంబంధం అంటారు.
- **సంక్రమణ సంబంధం:**
  Aలో ఒక సంబంధము R. (a, b) ∈R మరియు (b, c) ∈R అయితే (a, c) ∈R అయిన యెడల R ను సంక్రమణ సంబంధం అంటారు.
- **తుల్య సంబంధం:**
  సమితి Aలోని ఒక సంబంధం R. పరావర్తనం, సౌష్ఠవం, సంక్రమణం అయితే దానిని తుల్య సంబంధం అంటారు.

**గమనిక**

1. ప్రతి పరావర్తన సంబంధం ప్రతి సౌష్ఠవం అవుతుంది. విపర్యయం నిజం కాదు.
2. n(A) = m, n(B) = n అయిన A నుంచి B కు గల సంబంధాల సంఖ్య = $2^{mn}$



శేరిపల్లి ఆంజనేయులు
హైదరాబాద్

# TET, JL, DL Exam Special

# తెలుగు సాహిత్యం

*(గత వారం తరువాయి...)*

★ సావిత్రి ప్రసిద్ధ రచన – **బందిపోట్లు**

★ మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మమ్మల్ని విభజించి పాలిస్తోంది అన్నదెవరు – **సావిత్రి**

★ బి.పద్మావతి రచన – **గుక్కపట్టిన బాల్యం**

★ మొక్కపాటి సుమతి రచన – **మిత్రవైరుధ్యమా ?**

★ జయప్రభ రచనలు :
**1. వామనుడి మూడోపాదం**
**2. పైటను తగలెయ్యాలి**
**3. యశోధరా వగపెందుకే 4. చూపులు**

★ స్త్రీ వాద కవిత్వం విస్తృతంగా ఎప్పటి నుండి రావటం జరిగింది – **1980 నుంచి**

★ గురిచూసి పాడేపాట అనే సంకల నం ప్రచురించినదెవరు – **త్రిపురనేని శ్రీనివాస్ (1940లో)**

★ అస్మికవారు 1993లో అక్టోబరు లో వెలువరించిన స్త్రీ వాద కవితా సంకలనం పేరేమిటి (అందరి రచయితలు గూర్చి ఉంటాయి) – **నీలిమేఘాలు**

★ తొలి స్త్రీ వాద కవితా సంకలంగా పేర్కొనేది
**– గురి చూసి పాడే పాట**
(త్రిపురనేని శ్రీనివాస్ 1990)

★ తొలి తెలుగు ఆధునిక స్త్రీ వాద కవయిత్రి ఎవరు – **రేవతి దేవి**

★ 'శిలాలొలిత'అనే కవితా సంకలనాన్ని రచించినదెవరు – **రేవతిదేవి**

### దళిత సాహిత్యం

★ చిక్కనవుతున్న పాట రచయిత – **జి. లక్ష్మీ నరసయ్య (1996)**

★ ప్రవహించే పాట ఆంధ్రప్రదేశ్ దళిత పాటలు – **బి.ఎ ఎస్.రాములు**

★ దళితమేని ఫెస్టో ప్రచురించిన వారు – **సెంట్రల్ యూనివర్సిటి విద్యార్థులు**

★ తెలుగులో మొట్టమొదటి దళిత కవితా సంకలనం ఏది? దానిని ఎవరెవరు రాశారు?
**దళిత కవిత**
**1.వెలమలసిమ్మన్న 2. కొండపల్లి సుదర్శనరాజు**

★ నేనింకా నిషిద్ధ మానవుణ్ణే, నాదిమహిష్కృత శ్వాస అన్నది – **ఎండూరి సుధాకర్ ( నెత్తుటి ప్రశ్న)**

★ పంచమవేదం రచయిత – **సతీష్ చందర్**

★ పుట్టుమచ్చ రచయిత – **ఖాదర్ మొహియుద్దీన్**

★ నేను పుట్టక ముందే దేశ ద్రోహుల జాబితాలో నమోదై వుంది నాపేరు అన్నవారు (పుట్టుమచ్చలో) – **ఖాదర్ మొహియుద్దీన్**

★ నిశాని కవితా సంపుటి రచయిత – **మద్దూరి నాగేశ్వర రావు**

★ షరతు కవితను ముస్లిం ఛాందసత్వానికి గురైన తస్లీమా నస్రీన్‌కు అంకితం మిచ్చిన కవి – **ఖాజీ**

★ వాడే అశుద్ధ మానవుడు అనే ఖండికను రచించిన కవి – **శిఖామణి (1989)**

★ విభక్తులతో వ్రాయబడే కావ్యభేదం – **ఉదాహరణ**

★ కావ్య రసాస్వాదనకు సహృదయత ముఖ్య లక్షణమని చెప్పిన లాక్షణికుడు – **ఆనందవర్ధనుడు**

★ కావ్య సౌందర్యాన్ని పెంచేవి – **అలంకారాలు**

★ కావ్య ప్రయోజనం ప్రధానంగా – **ఆనందం**

★ కావ్య సృష్టికి ప్రధానంగా కావలసింది – **ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం**

★ అలంకారికులు స్థాయి భావాన్ని దేనితో పోల్చారు – **నదితో**

★ కవితా రచనకు ఛందస్సు దేనిని కలిగిస్తుంది – **లయం**

★ సద్విమర్శనకునకు ప్రధానంగా కావలసినది లక్షణా – **నిష్పాక్షకత**

★ గురజాడ గురుపీఠం గ్రంథాన్ని రచించినవారు – **ఆరుద్ర**

★ సి. నారాయణరెడ్డి రచించిన రూపకం – **రామప్పగుడి**

★ క్షీణ యుగంలో ప్రసిద్ధ కవి – **కంకంటి పాపరాజు**

★ యమునా చార్యుని రాజనీతి ఈ కావ్యంలో ఉంది – **ఆముక్త మాల్యద**

★ తలలు బోడులైన తలపులు బోడులా అన్నకవి – **వేమన**

★ సాహిత్యం ఎలాంటిది – **ఆలోచనామృతం**

★ తానుభయకవి మిత్ర నామము త్రిభువనములనెగడ మంత్రి తిక్కడు దాల్చెన్... అని ఏ కవి ఏ కావ్యంలో పేర్కొన్నాడు – **కేతన దశకుమార చరిత్రలో**

★ విరాటుని కొలువులో అజ్ఞాతవాసం చేసినపుడు ద్రౌపదిపేరు – **సైరంది**

★ క్రీడాభిరామంలో వర్ణించబడిన నగరం – **ఓరుగల్లు**

★ తంజావూరు నాయక రాజుల కాలంలో యక్షగాన రచనలతో ప్రసిద్ధి పొందిన రచయిత్రి – **రంగాజమ్మా**

★ శృంగార వైరాగ్యాలను కలిపి చెప్పిన కవి, అతని కావ్యం – **శ్రీనాథుడు, శృంగార నైషధం**

★ స్త్రీల నేత్రాలను కుత్తూక బంటె తామరల కున్ తల మున్కలు గొడుమీలకున్ అని వర్ణించిన కవి – **చేమకూర వేంకట కవి**

## యూనిట్ – I భాష – వివిధ భావనలు

**1. బాష్ అనే ధాతువు నుండి పుట్టిన పదం ఏది ?**
1. బాస 2. భాశ
3. భాష 4. భేష్

**2. భాషకు మూలం ఏది ?**
1.భావం 2. అర్థం
3. ధ్వని 4. ఉచ్చారణ

**3. భాషా శాస్త్రజ్ఞులు ప్రపంచంలో మొత్తం ఎన్ని భాషలు ఉన్నాయని చెపుతున్నారు ?**
1.3297 2.2796
3.3796 4. 2679

**4. భాషా మనిషి శరీరం లాంటిది ఐతే, భావం ఎలాంటిది?**
1.మనస్సు 2. వేదం
3. ప్రాణం 4.ఆత్మ

**5. భాషను భగవద్దత్తమని చెప్పినవారు ఎవరు ?**
1. క్రైస్తవులు 2. మహమ్మదీయులు
3. ఇంగ్లీషు వారు 4. భారతీయులు

**6. సంస్కృత భాషను దేవ భాష అన్నవారు ?**
1. భారతీయులు 2. అరబ్బులు
3. క్రైస్తవులు 4. పై అందరూ

**7. ప్రాచీన మానవుడు తన మనోభావాలను తెలపడానికి కాళ్లు, చేతులు ఊపుతూ ఏ,ఓ అనే ధ్వనులతో సైగలు చేసేవాడు ఆ సంకేతాలే భాషకు మూలమని తెలిపే వాదమేది ?**
1. డింగ్–డాంగ్ వాదం 2. సాంకేతిక వాదం
3. భౌ–వౌ–భౌ–వౌ వాదం 4. ఏదికాదు

**8. మనిషి తన చుట్టూ ఉన్న ప్రాణులు చేసే శబ్దాలను అనుకరించడం వల్ల భాష ఏర్పడిందని చెప్పేవాదం ?**
1.సాంకేతిక వాదం 2. డింగ్‌డాంగ్
3. ధ్వన్యను సిద్ధాంతం 4. ధాతుజన్యవాదం

**9. ధ్వన్యను కరణ సిద్ధాంతానికి మరొక పేరు ఏమిటి ?**
1.భౌ–వౌ–బౌ–వౌ వాదం 2. సాంకేతిక వాదం
3. టట్‌టట్ వాదం 4. డింగ్ డాంగ్

**10. కాకి కా బేకము బే కోకిల కూకూ అని చేసిన అరుపుల ద్వారా భాష ఏర్పడిందని తెలిపేవాదం ?**
1.భౌ–వౌ–బౌ–వౌ వాదం 2.డింగ్ డాంగ్
3. సాంకేతిక వాదం 4. ధాతుజన్యవాదం

**11. డింగ్–డాంగ్ వాదాన్ని ప్రతిపాదించిన వారు ?**
1. సపేర్ 2. ఛామ్స్కీ
3. బ్లూమ్‌ఫీల్డ్ 4. మాక్స్ ముల్లర్

**12. గుసగుస లేదా విస్పెర్ అని అన్నప్పుడు చెవిలో రహస్యం చెప్పబడుతున్నట్లు చెప్పేవాదం ?**
1.అనుకరణ వాదం 2. డింగ్–డాంగ్ వాదం
3. టట్–టట్ 4. సాంకేతిక వాదం

**13. పూపూ వాదమునకు మరొక పేరు ?**
1.ధాతువాదం 2. సాంకేతిక వాదం
3.అనుకరణ వాదం 4. టట్–టట్ వాదం

**14.పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం లాంటి దని చెప్పింది ?**
1. మాక్స్ ముల్లర్ 2. నెహ్రూ
3. రవీంద్రనాథ్ ఠాగూర్ 4.ఛామి

**15. శిశువుకు మొదటి గురువు ఎవరు ?**
1.సమాజం 2.ఉపాధ్యాయుడు
3.తల్లి 4.తండ్రి

**16. యస్కాచార్యుడు ఏ వాదానికి మూల పురుషుడు ?**
1. ధాతువాదము 2. సాంకేతిక వాదం
3. అనుకరణ వాదము 4.అనుభవ వాదం

**17. భాషా నైపుణ్యాలు ఎన్ని ?**
1. 5 2. 4 3. 3 4.2

**18. తెలుగు భాషకు గల లక్ష్యాలు ఎన్ని ?**
1. 5 2.10 3.15 4.20

**19. మొట్టమెదటి అధికార భాషా సంఘానికి అధ్యక్షులు ఎవరు ?**
1. సి.నా.రె. 2. ఎ.బి.కె.ప్రసాద్
3. వీరేశలింగం 4. వావిలాల

**20. అధికార భాషాసంఘం ఎప్పుడు ఏర్పడింది ?**
1. 1974 2. 1975
3.1977 4.1947

**21. త్రిభాషా సూత్రం వల్ల సంస్కృత భాషకు స్థానం లేకుండా పోయిందని ఎవరన్నారు ?**
1. నెహ్రూ 2. గాంధీ
3. కె.ఎం మున్షీ 4. జార్జిముల్లర్

**22. భారత రాజ్యాంగ విధానంలో అను సంధాన భాషగా ఏభాషను నిర్ణయించడం జరిగింది ?**
1. ఇంగ్లీషు 2. తెలుగు
3. సంస్కృతం 4. హిందీ

**23. త్రి భాషా సూత్రం సంస్కృత భాషా వ్యాప్తికి గొడ్డలి పెట్టువంటిదన్న వారు ?**
1. నెహ్రూ 2. రవీంద్రుడు
3. కె.ఎం.మున్షీ 4. పై అందరూ

**24. ఇతర దేశాలలోని బాలబాలికలు అభ్యసించినట్లు మన పిల్లలు కూడా నాలుగైదు భాషలు నేర్చుకోవాలని అన్నవారు ?**
1. రవీంద్రుడు 2. నెహ్రూ
3. గాంధీ 4. మున్షీ

**25. ప్రపంచాన్ని దర్శించాలంటే ఆంగ్ల భాషా గవాక్షం నుంచి చూడాలన్న వారు ?**
1. నెహ్రూ 2. తిలక్
3. రవీంద్రుడు 4. కె.ఎం.మున్షీ

**26. తిను ధాతువు నుండి ఏర్పడిన రూపం ఏది ?**
1. తినుట 2.తినువు
3. తినిపించు 4. అన్నీ

**27. మానవుడిని జంతువు నుంచి వేరు చేయుటకు ప్రధాన కారణం ?**
1. తెలివి 2. పాట
3. భాష 4. నాగరికత

**28. రాజ్యాంగంలోని ఏ అధికరణం ద్వారా ప్రాంతీయ భాషలను, అధికార భాషలుగా స్వీకరించవచ్చని రాష్ట్రాలకు అధికారమిచ్చింది ?**
1.300 2. 245
3.345 4.145

**29. తెలుగు ఏ భాష నుండి పుట్టిందని భాష శాస్త్రజ్ఞులు నిరూపించారు ?**
1. గ్రీకు 2. ద్రావిడ భాష
3. సంస్కృత 4. ప్రాకృతం

**30. గ్రాంధిక భాష అంటే ?**
1. మాండలిక భాష 2. వ్యవహరిక భాష
3. సంస్కృత భాష 4. కావ్య భాష

**31. ఆంధ్ర భాష సుకవి శేఖర అని నన్నయ గారు ఎవరిని ఉద్దేశించి అన్నారు ?**
1. నారాయణ భట్టు 2. భట్టు మూర్తి
3.తిక్కన 4.ఎఱ్ఱన

**32. వ్యవహారిక భాషోద్యమ పితామహుడిగా పేరు గాంచినది ఎవరు ?**
1. గురజాడ 2. కందుకూరి
3. గిడుగు రాంమూర్తి 4. పరవస్తు చిన్నయ సూరి

**33. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి గారి రచన ఏది ?**
1. ఆధునిక ఆంధ్ర రచన
2. గ్రామ్యమా? గ్రాంథికమా
3. గ్రామ్యవాద విమర్శనం
4. అన్నీ

**34. వ్యవహారిక భాషను గ్రాంథిక భాషావాదులు ఏమని పిలుస్తారు ?**
1. దేశ్యం 2. అన్యదేశ్యం
3. గ్రామ్యం 4. తత్సమం

**35. ఒక మండలం లేదా ప్రాంతంలో మాట్లాడే భాషను ఏమంటారు ?**
1. వ్యవహారిక భాష 2.మాండలిక భాష
3. జీవద్భాష 4. గ్రాంథిక భాష

**36. ఆంధ్రప్రదేశ్‌ను ఎన్ని భాషా మండలాలుగా విభజించారు**
1. 4 2. 3
3.6 4.9

**37. కేంద్ర విద్యావిషయక సలహా సంఘం త్రి భాష సూత్రాన్ని ఎప్పుడు రూపొందించింది ?**
1. 1966 2. 1956
3. 1974 4. 1968

**38. సామాన్య జనులు మాట్లాడే భాషను ఏమంటారు ?**
1. కావ్య భాష 2. సాహిత్య భాష
3. వ్యవహారిక భాష 4. మాండలిక భాష

**39. ఉండుద్ది, వచ్చుద్ది మొదలైన క్రియా పదాలు ఏ ప్రాంతంలో వాడుకలో ఉన్నాయి ?**
1. కృష్ణా 2. తూర్పు గోదావరి
3. శ్రీ కాకుళం 4. గుంటూరు

**40. రాష్ట్రంలో త్రి భాషా సూత్రాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు ?**
1. 1947 2. 1953
3. 1956 4. 1966

**41. మాతృభాష తల్లిపాలు – పరభాష పోతపాలు అని అభిప్రాయపడింది ఎవరు ?**
1. కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు
2. కందుకూరి 3. గురజాడ
4. పాను గంటి

**42. బోధనా లక్ష్యాలను మొట్టమొదట విశ్లేషించిన ప్రఖ్యాత విద్యావేత్త ?**
1. గ్రియర్సన్ 2. బెంజిమిన్ బ్లూమ్
3. గాల్టన్ 4. పై అందరూ

**43. 6–14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్బంధ విద్యను అందజేయాలని మన రాజ్యాంగం లోని ఏ అధికరణం (ఆర్టికల్) సూచిస్తుంది ?**
1. 24 2.14 3. 17 4.45

**44. ప్రస్తుతం భారత రాజ్యాంగంలో ఎన్ని భాషలు గుర్తించబడినవి ?**
1.14 2. 18 3. 22 4. 24

**45. ప్రస్తుతం అధికార భాషా సంఘానికి అధ్యక్షులు ఎవరు ?**
1. సి.నా.రె 2. శ్రీ గజ్జెల మల్లారెడ్డి
3. పరుచూరి గోపాల కృష్ణ
4. ఎం.బి.కె. ప్రసాద్

**46. మాతృ భాష తెలుగును దేశభాషలందు తెలుగు లెస్స అన్నవారు ?**
1. కందుకూరి 2. శ్రీ నాథుడు
3. శ్రీ కృష్ణ దేవరాయలు 4. నన్నయ

**జవాబులు :**

1.3, 2.3, 3.2, 4.3, 5.4, 6.1, 7.2, 8.3, 9.1, 10.1, 11.4, 12.2, 13.4, 12.2, 13.4, 14.3, 15.3, 16.1, 17.2, 18.2, 19.4, 20.1, 21.3, 22.4, 23.3, 24.2, 25.1, 26.4, 27.3, 28.3, 29.2, 30.4, 31.1, 32.3, 33.2, 34.3, 35.2, 36.1, 37.2, 38.3, 39.4, 40.4, 41.1, 42.2, 43.4, 44.3, 45.4, 46.3



చిందాడ చిన్నోడు(చిన్నా), తెలుగు పండిట్
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
ఎ.కొత్తపల్లి, తూర్పు గోదావరి జిల్లా

# TET SPECIAL ENGLISH

## Question Tags

Arkyl బాగా అల్లరి చేస్తాడు. కదా!

సోనీ చాలా ముద్దుగా ఉంటుంది కదా!

పై రెండు వాక్యాల్లో 'కదా', 'కదూ' అనే పదాలు మనం చెప్పిన మాటల నిర్ధారణకు ఉపకరిస్తాయి. ఈ విధంగా ఆంగ్లంలో స్టేట్‌మెంట్‌లను confirm చేయడానికి ఉపయోగించే పొట్టి పదాల సముదాయాన్ని Question Tags అంటారు.

ముఖ్యంగా గమనించదగ్గ విషయాలు:

1. ఇచ్చిన స్టేట్‌మెంట్ Positive Senseలో ఉందా? లేక Negative Senseలో ఉందా అని గమనించాలి.

a. Statement positiveలో ఉంటే question tag negative లో ఉంటుంది.

b. Statement negative లో ఉంటే question tag positive లో ఉంటుంది.

Eg- He is active. Isn't he?
She is brilliant. Isn't she?
Arkyl doesnot lie. Does he?
Sony doesn't cry. Does she?

2. ఇచ్చిన Statement 'Tense' గమనించి ఏ 'Tense' లో ఉంటే Question Tag కూడా అదే Tense ఉండే విధంగా జాగ్రత్త పడాలి.

Eg- Arkyl is honest. Isn't he?
Sony was lazy. Wasn't She?
The boy can read. Can't he?
They will attend. Won't they?
Erwin has come. Hasn't he?
My father used to go to for a walk. Didn't he?
Erwin is seldom absent. Is he?

ఈ వాక్యాన్ని గమనిస్తే statement positiveగా ఉన్నట్లు అనిపిస్తుంది. Question Tags కూడా అలాగే ఉన్నది అనిపిస్తుంది. కానీ ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే Hardly, Seldom, Scarcly వంటి పదాలు Negative senseలో ఉపయోగించబడతాయి. కనుక వాటి Question Tags positive లోనే రావాలి.

Exercises for practice.

1. The rose is beautiful.
2. Uma's brother has come from America
3. Uma donot prefer to take coffee.
4. I am honest always.
5. Dont cheat innocents.
6. They used to lie.
7. Arkyl will won Gold Medal in Science.
8. You need not worry.
*9. No one can speak English fluently.
10. Nothing is postponed.

**Answers.**

1. Isn't if?, 2. Hasn't he?, 3. Does he?, 4. Aren't I?, 5. Will you?, 6. Didn't they?, 7. Wonn't he?, 8. Need you?, 9. Can they, 10. Is If?

*seldom rule.

**Model questions.**

1. Raj is an intelligent teacher.
Question will be
a. not intelleigent teacher
b. Do he?
c. Doesn't he?
d. Won't he?

2. Don't open the lab.
a. Will you? b. Can't you?
c. has you? d. Is if?

3. TET is advantage for students with Mathematics background only.
a. can they b. Hasn't they?
c. Doesn't it? d. Can't they?

-E. V. Immanuel, School Asst.
Govt.High School, Rayachoti.

## USE of WAS/WERE

Was and were are the auxiliary verbs used to describe situations in the past. While talking about subjects I, He, She, It, we use **was** and for You, We, They, we use **were** followed by noun/adjective. In negative sentences we use **wasn't (was not)** and weren't (were not). To ask questions we start the questions with **was, were** followed by subject and noun/ adjective. The point to remember here while describing people, places or things in the past is we don't use a main verb. The auxiliary was, were, is followed by adjective/noun.

Was, were is only followed by a verb in passives.

### EXAMPLES

**Positive**

1) The child was cute and chubby.
2) I was very shy as a young girl.
3) My grandfather was an agriculturist.
4) My science professor was a Doctorate in Physics.
5) It was very cold last night.
6) My brother and I were in a hostel during our school days.
7) Both the leaders were adamant about their respective views.

**Negative**

1) I wasn't at home the whole (all) evening yesterday.
2) The children in the school weren't well disciplined.
3) Scuba diving wasn't an exciting experience for us.
4) We weren't ready for the test.
5) The doctor wasn't at the clinic last week end.
6) You weren't very interested in sports as a school boy.
7) My mother wasn't happy about my plans to go abroad.

### QUESTIONS

1) Was the film a hit?
2) Were they impressed by your presentation?
3) Was your father very strict?
4) Were you a good student at school?
5) Was I clear about the instructions?
6) Were we okayed by the selector?
7) Was your cousin a fashion designer?

When we wish to speak about something that was continuing at a particular time in the past or when one action was interrupted by another, we use was/wasn't and were/weren't followed by the basic verb **+ing** form after the subject. For example.

1) I was watching a film on TV at 9 PM last night.
2) I was having dinner when the door bell rang.
3) The boy was crossing the road when a truck hit him.
4) She wasn't working any where when she got this job offer.
5) They weren't traveling by car at that time.
6) We weren't staying at the Hilton Hotel the last time we went to Mumbai.
7) Were you listening to music when I called yesterday evening?
8) Was she attending a meeting at 10 a.m.?
9) Were they taking piano lessons before they joined the music troupe.
10) While my sister was preparing dinner, she burnt her finger.

### EXERCISES

**I. Was/Were**

Use was or were in the boxes below.

1. It ______ hot at the beach yesterday.
2. He _____ very unhappy with his new car.
3. We _________ tired last night.
4. You ________ late for work.
5. She __________ a good student.
6. They ______ absent from class.
7. It _________ warm yesterday.

**II. Wasn't/Weren't**

Use wasn't or weren't in the boxes below.

1. They __________ absent yesterday.
2. Anita __________ in the classroom.
3. Gita and Chandra _______________ at the supermarket.
4. The room _____________ very big.
5. I called you but you _____ at home.
6. She _____ exhausted even after a long day at work.
7. I went to Dharam's party but you ______ there.

**III. At Past Continuous - 1**

What was Mani doing at a particular time?

6.50 - 7.00 clean her room

Example: At 6.55 She was cleaning her room.

| | |
|---|---|
| 7.00 am - 7.15 am | have a shower |
| 7.15 am - 8.00 am | have breakfast |
| 8.00 am - 8.10 am | get dressed |
| 8.10 am - 8.30 am | drive to work |
| 8.30 am - 12 pm | work |
| 12.00 pm - 12.45 pm | eat lunch |
| 6.30 pm - 7.00 pm | cook dinner |
| 7.00 pm - 7.10 pm | wash the dishes |
| 8.10 pm - 10.30 pm | watch television |
| 10.30 pm - 6.50 am | sleep |

1. At 7.10 am ____________________
2. At 7.20 am ____________________
3. At 8.05 am ____________________
4. At 8.15 am ____________________
5. At 11.00 am ____________________
6. At 12.30 pm ____________________
7. At 6.45 pm ____________________
8. At 7.05 pm ____________________
9. At 9.00 pm ____________________
10. At 11.30 pm ____________________

**IV. Questions :**

1. To speak suddenly and with strong feeling.
A) exclaim B) applaud
C) crafty D) peer

2. A mean or wicked person.
A) vain B) drab
C) crafty D) scoundrel

3. Skilled at tricking others.
A) peer B) crafty
C) exquisite D) uneasy

4. Finely done or made; very beautiful.
A) intend B) jeer
C) exquisite D) refine

5. Dull and without color; not cheerful or colorful.
A) applaud B) drab
C) entire D) uneasy

**V. Tick the right word that best fits into the blank.**

1. Please arrive _______, because the seminar will begin at 8 a.m. sharp.
a) promptly b) prompt
c) prompted d) prompting

2. My suitcase is locked and I've _______ the combination.
a) forgetful b) forgettably
c) forgotten d) forget

3. The office ambience is much too ________; I wish it was just a bit more exciting.
a) arbitrary b) customary
c) ordinary d) secondary

4. The Sales Manager usually ______ authority to his three closest assistants when he goes on vacation.
a) delegates b) deletes
c) delays d) deludes

5. Thanks to the company's budget ________, we will be able to give out larger bonuses this year.
a) surprise b) surplus
c) sermon d) surname

**KEY**

**I.** 1) was 2) was 3) were 4) were 5) was 6) were 7) was

**II.** 1) weren't 2) wasn't 3) weren't 4) wasn't 5) weren't 6) wasn't 7) weren't

**III.** 1) She was having a shower
2) She was having breakfast
3) She was getting dressed
4) She was driving to work
5) She was working
6) She was eating lunch
7) She was cooking dinner
8) She was washing the dishes
9) She was watching Television
10) She was sleeping

**IV.** 1)A 2)D 3)B 4)C 5)B

**V.** 1)a 2)c 3)c 4)a 5)b

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

### జూలై 3



- బీట్‌రూట్ రసం క్రీడాకారులకు సంజీవనిలా పనిచేస్తోందని ఎక్సెటర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ రసంలోని నైట్రేట్‌లు క్రీడాకారులను ఉత్తేజ పరుస్తాయి. అంతేగాక రక్తపోటును, వృద్ధాప్యంలోని అలసటను తగ్గించడంలోనూ బీట్‌రూట్ ఉపయోగ పడుతుంది. ఈ రసం తీసుకున్నపుడు రక్త నాళాలు వ్యాకోచించి అధిక ఆక్సిజన్ శరీరానికందుతుంది.
- వింబుల్డన్ గెలుచుకున్న తొలి సెర్బియన్‌గా జకోవిచ్ రికార్డు సృష్టించాడు. ఆయన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ రఫెల్ నాదల్‌ను ఓడించాడు. గత 50 మ్యాచ్‌లలో ఒక మ్యాచ్‌లో మాత్రమే జకోవిచ్ ఓటమి పొందారు.



- కంటిలోని తెల్ల గుడ్డు లోపల ఎక్కువగా స్రవించే ద్రవాన్ని శబ్ద తరంగాల ద్వారా నియంత్రించి రేచీకటిని నిర్మూలించే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కనిపెట్టినట్లు ఫ్రెంచి వైద్యశాస్త్ర నిపుణుడు ప్రొఫెసర్ ఫిలిప్ డెసిస్ ప్రకటించారు ఈ పరిజ్ఞానం వల్ల రేచీకటితో బాధపడుతున్న 6.7 కోట్ల మందికి ఉపశమనం కలుగుతుంది.
- ఉక్రెయిన్ యోధుడు వ్లాదిమిర్ క్లిచ్‌కో బ్రిటన్‌కు చెందిన డేవిడ్ హేను ఓడించి ప్రపంచ హెవీ వెయిట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను గెలుపొందాడు.
- బార్బడోస్‌లో భారత్, వెస్టిండీస్ మధ్య జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్ డ్రాగా ముగిసింది. మెదటి టెస్ట్ గెలుచుకున్న భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది.

### జూలై 4



- థాయ్‌లాండ్ పార్లమెంట్ ఎన్నికల్లో ఇంగ్లిన్ షినవత్ర నేతృత్వంలోని ప్యూ థాయ్ పార్టీ 265 స్థానాలు గెలుపొంది మెజార్టీ సాధించింది. 500 స్థానలున్న పార్లమెంట్‌లో ఆమె అధ్యక్షతన 4 పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.
- ఫిన్లాండ్‌లోని ఒరిమాటిలాలో జరుగుతున్న అంతర్జాతీయ ట్రాప్ జూనియర్ షాట్‌గన్ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన కైసన్ చినాయ్ రజత పతకం సాధించారు. ఇటలీకు చెందిన ఫిరోవాంటి గిలియో స్వర్ణ పతకం సాధించారు.
- ఇటలీలోని ట్యూరిన్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో నాలుగో స్థానంలో నిలిచిన బొంబాయల దేవి, దీపికా కుమారి, చెక్రవోలు స్వురోలతో కూడిన భారతీయ మహిళా రికర్వ్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది.

### జూలై 5

- జన్యుమార్పిడి ఆహారోత్పత్తి ప్యాకెట్లపై ప్రత్యేక లేబుల్‌ను ముద్రించాలని జెనీవాలో జరుగుతున్న కొడెక్స్ ఎలిమెంటేరియన్ కమిషన్ వార్షిక సమావేశంలో నిర్ణయించారు.

### జూలై 6



- 2018 వింటర్ ఒలింపిక్స్ వేదికగా దక్షిణ కొరియాలోని పియాంగ్ చాంగ్ ఎంపికైంది.
- సోమర్‌సెట్‌కు చెందిన అరుల్ సుమయ్ గ్లామోర్గాన్‌పై 5 పరుగులకే ఆరు వికెట్లు తీసి రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు రాజస్థాన్ తరపున ఐపిఎల్ ఆడిన తన్వీర్(14/6) పేరున ఉంది.

### జూలై 7



- బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో సహకారం అందించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీకు ఆ దేశ ప్రభుత్వం బంగ్లా విముక్తి అవార్డు ప్రకటించింది.
- ఫ్లోరిడాలోని అంతరిక్ష కేంద్రం నుండి చివరిసారిగా అట్లాంటిస్ వ్యోమనౌకను ప్రయోగించారు. అంతరిక్షంలో 12 రోజుల పాటు ప్రయాణించి ఇది భూమిని చేరుకుంటుంది.
- ప్రామాణిక డిపాజిట్, రుణరేట్లను పావు శాతం పెంచుతున్నట్లు చైనా సెంట్రల్ బ్యాంక్ ప్రకటించింది. సెంట్రల్ బ్యాంక్ ఈ ఏడాది వడ్డీ రేట్లు పెంచడం ఇది మూడవ సారి.
- జపాన్‌లోని కోబ్‌లో ఆసియా అథ్లెటిక్స్ ప్రారంభ మయ్యాయి. తొలి రోజు భారత్ 3 పతకాలు సాధించింది.

### జూలై 8



- సుడాన్ దేశం నుండి విడిపోయి జూబా రాజధానిగా రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్ అధికార నామంతో దక్షిణ సూడాన్ ఏర్పడింది. దశాబ్దాలపాటు ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య జరిగిన అంతర్యుద్ధంలో దాదాపు 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికా మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల మధ్య 2005లో శాంతి ఒప్పందం కుదిరింది. జనవరిలో జరిగిన రిఫరెండంలో 99 శాతం ప్రజలు ప్రత్యేక దేశ ఏర్పాటుకు అనుకూలంగా ఓటు వేశారు.
- స్టాక్‌హోం లోని కరోలిన్‌స్కా ఆసుపత్రిలో క్యాన్సర్ రోగికి అతని కణజాలంతోనే తయారుచేసిన కృత్రిమ వాయునాళాన్ని అమర్చారు. ఇటువంటి శస్త్ర చికిత్స జరగడం ప్రపంచంలోనే తొలిసారి.
- కాంగోలోని కిన్షాసా నుండి బయలు దేరిన హెవబోరా సంస్థకు చెందిన విమానం కూలిపోయిన దుర్ఘటనలో 40 మంది ప్రయాణికులు మరణించారు.
- ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరుగుతున్న ప్రెసిడెన్సీ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో 64 కేజీల విభాగంలో విశాఖకు చెందిన సంతోష్‌కుమార్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ మలినన్‌పై విజయం సాధించి బంగారు పతకం గెల్చుకున్నారు. ఇండియాకు మొత్తం 4 పతకాలు లభించాయి.
- ఇటలీలోని టూరిన్‌లో జరుగుతున్న ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఫిన్లాండ్‌కు చెందిన వెకోనియేమిను ఓడించి జయంత్ తాలుక్‌దార్ లండన్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు.

### జూలై 9



- దక్షిణ సుడాన్ దేశం స్వతంత్ర వేడుకలను ఆ దేశ తొలి ప్రధాని సాల్వ కిర్ మయర్దిత్ ప్రారంభించారు. ఆ దేశ ప్రధాని స్వాతంత్ర్యోద్యమ నాయకుడు జాన్‌గరంగ్ విగ్రహావిష్కరణ కావించారు. ఈ వేడుకలకు భారత్ నుండి ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, సుడాన్ అధ్యక్షుడు ఒమర్ అల్ బషీర్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి బాన్ కి మూన్‌తో పాటు పలు దేశాల నేతలు హాజరయ్యారు. ఆఫ్రికాలో 54వ దేశంగా ఐక్యరాజ్యసమితిలో 193వ దేశంగా అవతరించింది. 1956 జనవరి 1 నాటి సరిహద్దుల ఆధారంగా సూడాన్ విభజన జరిగింది. జాతి, జీవన విధానం, చమురు నిల్వలు మొదలైన అంశాలపై దక్షిణ సూడాన్ ప్రజలు పోరాడుతున్నారు.
- శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య జరిగిన 5 వన్డేల సిరీస్‌ను 3-2 తో ఇంగ్లండ్ గెల్చుకుంది.
- జపాన్‌లో కోబ్‌లో జరుగుతున్న ఆసియా అథ్లెటిక్స్‌లో కేరళకు చెందిన మయూఖ జానీ ట్రిపుల్ జంప్‌లో కాంస్యపతకం సాధించి లండన్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది.

## జాతీయం

### జూలై 4



- రిజర్వ్‌బ్యాంక్ డిప్యూటీ గవర్నర్‌గా హరూన్ రషిద్‌ఖాన్ నియమితుల య్యారు. 3 ఏళ్ళపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.
- ఇంటర్నేషనల్ అచీవర్స్ కాన్ఫరెన్స్ సంస్థ అందించే భారతీయ ఉద్యోగరతన్ అవార్డు బీవిఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు బి.వి.ఎమ్. రెడ్డికు లభించింది.

### జూలై 5



- సబ్సిడీ పథకాల అమలులో నెలకొన్న అవినీతి అరికట్టేందుకు నందన్ నిలేకని నేతృత్వంలో నియమించిన కమిటీ మధ్యంతర నివేదికను ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జికు అందజేసింది. సబ్సిడీలను నేరుగా నగదురూపంలో లబ్ధిదారులకు అందించాలని నిలేకని ప్రతిపాదించారు. ఈ పథకాన్ని అక్టోబర్ నుండి తమిళనాడు, అసోం, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశా రాష్ట్రాల్లో ఆరు నెలలపాటు ప్రయోగాత్మకంగా ప్రవేశపెడతారు. పథక అమలును పర్యవేక్షించేందుకు కోర్ సబ్సిడీ మేనేజ్‌మెంట్ కమిటీను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు.
- ఛత్తీస్‌గడ్‌లో స్పెషల్ పోలీస్ ఆఫీసర్ పేరిట గిరిజనులతో సల్వాజుడుం ఏర్పాటు చేసి వారికి ఆయుధాలు సరఫరా చేయడం నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్‌గడ్ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.
- నల్లధనంపై దర్యాప్తును పర్యవేక్షించేందుకు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.పి.జీవన్‌రెడ్డి నేతృత్వంలో 13 మంది సభ్యుల కమిటీను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఈ అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇతర కమిటీలు దీనిలో భాగంగానే పనిచేస్తాయి.



### జూలై 6



- పశ్చిమ బెంగాల్ క్రీడా మండలి వైస్ చైర్మన్‌గా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ నియమితులయ్యారు.
- మైక్రో ఫైనాన్స్ ముసాయిదా బిల్లు-2011ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

**ముఖ్యాంశాలు:**

- మైక్రోఫైనాన్స్ కంపెనీలన్నీ రిజర్వ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి.
- ఈ రంగం అభివృద్ధికి అవసరమైన విధానాలు, పథకాలు తదితర కార్యక్రమాల రూపకల్పనపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు మైక్రోఫైనాన్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేస్తారు. నాబార్డ్, నేషనల్ హౌజింగ్ బ్యాంక్, ఆర్‌బిఐ, సిడ్బిల నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదా కలిగిన అధికారులు ఈ మండలిలో సభ్యులుగా ఉంటారు.
- నిబంధనలకు అనుగుణంగా నడుచుకోని మైక్రోఫైనాన్స్ ఇన్‌స్టిట్యూట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రద్దుచేసే అధికారాలను కూడా రిజర్వ్ బ్యాంక్ కలిగి ఉంది.
- ఇతర కంపెనీలు, అనుబంధ సంస్థలలో ఈక్విటీ పెట్టుబడులను 20 శాతానికి పరమితం చేసుకోవాలని ఆర్‌బిఐ బ్యాంక్‌లకు విజ్ఞప్తి చేసింది. దీనికి 3 నెలలు గడువునిచ్చింది.

### జూలై 7



- భారత ఫాస్ట్ బౌలర్ ఇశాంత్ శర్మ వెస్టిండీస్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు (19) తీసిన రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డు గతంలో కపిల్‌దేవ్ పేరిట ఉంది.
- పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపిలాడ్స్) నిధులను 2 కోట్ల నుండి 5 కోట్లకు పెంచే ప్రతిపాదనను ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

### జూలై 9



- దక్షిణ ఆసియా(సార్క్) దేశాల స్పీకర్లు, పార్లమెంటేరియన్ల 5వ సదస్సును న్యూఢిల్లీలో పార్లమెంటు సెంట్రల్‌హాల్‌లో భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రారంభించారు.
- ఎయిర్‌సెల్ కంపెనీకు చెందిన 74 శాతం వాటాను మలేషియా సంస్థ మాక్సిన్‌కు విక్రయించాలని ఒత్తిడి తెచ్చారనే ఆరోపణల నెదుర్కొంటున్న కేంద్ర జౌళి శాఖ మంత్రి దయానిధి మారన్ రాజీనామా చేశారు.
- ఇస్రో వాణిజ్య విభాగం ఆంట్రిక్స్ చైర్మన్‌గా వి.ఎస్. హెగ్డే నియమితులయ్యారు.

## రాష్ట్రీయం

### జూలై 3

- హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారిగా డాక్టర్ శ్రీకర్ రెడ్డి నియమితులయ్యారు.

### జూలై 5




- ప్రముఖ అంతర్జాతీయ ఆడిటింగ్ సంస్థ కెపిఎమ్‌జికు చెందిన ఫక్రో అనుబంధ సంస్థ బ్రెయిన్ షేర్స్‌లోని రిజిస్టరింగ్ కంపెనీలో 60 శాతం వాటా కొనుగోలు చేసినట్లు ప్రముఖ ఆర్థిక సేవల కంపెనీ కార్వీ ప్రకటించింది.

### జూలై 6

- పర్యాటక శాఖ గౌరవ కన్సల్టెంట్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జి.కిషన్‌రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- ఇండియా సెల్యూలర్ ఆంధ్రప్రదేశ్ విభాగానికి ఐఎస్‌వో 9001:2008 ధృవీకరణ పత్రం లభించింది.

### జూలై 7

- పబ్లిక్ హెల్త్ ఆఫ్ ఇండియా గౌరవాధ్యక్షుడు ప్రొ. శ్రీనాథ్ రెడ్డికు అబర్‌డీన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఎయిమ్స్‌లో కార్డియాలజీ విభాగాధిపతిగా ఉన్న ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందించింది.

### జూలై 9



- మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్న దాన సత్రాన్ని భారత రాష్ట్రపతి ప్రతిభా దేవీ సింగ్ పాటిల్ తిరుపతిలో ప్రారంభించారు.
- రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత డైనమిక్స్ లిమిటెడ్ నూతన డైరెక్టర్‌గా సుబ్బారావు నియమితులయ్యారు.
- కౌలు రైతులకు పావల వడ్డీకే రుణాలందించే రుణ అర్హత కార్డుల జారీ పత్రాన్ని రెవెన్యూ మంత్రి రఘువీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్డు ద్వారా ఎటువంటి హామీ లేకుండా 50 వేల వరకు రుణాలను బ్యాంకులనుండి కౌలు రైతులకు అందిస్తారు. 5.54 లక్షల మందిని ఈ కార్డులకు అర్హులుగా గుర్తించినట్లుగా రెవెన్యూ మంత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో ఈ కార్డులను పంపిణీచేస్తారు.



- 1410 గ్రాముల బరువైన సమాచార ఉపగ్రహం జిశాట్-12ను పిఎస్ఎల్‌వి ఎక్స్‌ఎల్ రాకెట్ ద్వారా ఈ నెల 15 న శ్రీహరికోటలోని షార్ నుండి ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ రాధాకృష్ణన్ ప్రకటించారు. 36 ట్రాన్స్‌పౌండర్ల జిశాట్-10 ను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఫ్రెంచ్‌గయానా అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగిస్తారు. ఇస్రో శాస్త్రీయ కార్యదర్శిగా వి. కోటేశ్వరరావు నియమితుల య్యారు. ఈయన ఇస్రోలో అత్యున్నత పదవిని పొందిన రెండవ ఆంధ్రుడు.

